ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

స్నేహ

నవంబర్ 27, 2005



మన జాతీయ నోబెల్
జ్ఞానపీఠ్ అవార్డు

రూల్స్ సరే...అర్థం కావాలి కదా!

మనసా... తెలుసా

వరుసలు పెట్టి పిలిస్తే...

ఇంటి సంగతులు

ఫ్యాబ్రిక్ పెయింటింగ్

నేర్చుకుందాం...రా...

హ్యాపీ బర్త్ డే

(27.11.2005 నుంచి
3.12.2005 వరకు)

నేహ
5సం॥, 28.11.2000
నర్మద-రాజారావు
వైరా-ఖమ్మం

డి. కార్తిక్
1సం॥, 28.11.2004
లక్ష్మి-సుబ్రమణ్యం
ఉస్మాన్‌నగర్-కడప

జె. శ్రీవల్లిక(పింకి)
1సం॥, నవంబర్-2004
లక్ష్మి-బాల్‌రాజ్
ధర్మన్నగూడ-రంగారెడ్డి

భార్గవ్ శ్రీహర్ష
5సం॥, 29.11.2000
మోహనసరిత-కృష్ణప్రసాద్
కృపాకాంప్లెక్స్-సికింద్రాబాద్

టి. ఎస్. జయంత్ వర్మ
1సం॥, 29.11.2004
శైలజ-శాంతయ్య
మమ్మాయపల్లి-మ॥నగర్

జె. సాయి
2సం॥, 30.11.2003
జ్యోతి-రాంమూర్తి
రామవరం-వరంగల్

వి. సుమ యాదవ్
7సం॥, 30.11.1998
మహేశ్వరి-రాయుడు
కర్నూలు

డి. శరణ్య
2సం॥, 1.12.2003
విజయలక్ష్మి-శేషగిరిరావు
చంద్రుగొండ-ఖమ్మం

పి. మీనాక్షి
1సం॥, 3.12.2004
భారతి-అప్పలనాయుడు
పాచిపెంట-విజయనగరం

నిహారిక
5సం॥, నవంబర్-2000
వసంతకుమారి-సోమశ్వరరావు
పూండి-శ్రీకాకుళం

పి. దుర్గాశశ్విత
1సం॥, నవంబర్-2004
మాధవి-రామారావు
పొందూరు-ప్రకాశం

ఆర్. వర్షిత
4సం॥, నవంబర్-2001
మణి-వెంకటేశ్వరరావు
పామర్రు-కృష్ణా

దీప్తి
రాజి-రామకృష్ణ
సీతారామునిపేట-విజయనగరం

ఆహ్వానం

పదేళ్ల లోపు చిన్నారులందరికీ ఈ 'హ్యాపీ బర్త్‌డే' శీర్షిక కింద ఉచితంగా శుభాకాంక్షలు తెలియచేస్తాం. దీనికి మీరు చేయవలసిందల్లా మీ చిన్నారి పుట్టిన తేదీకి 20 రోజులు ముందుగా ఓ కలర్ ఫొటో జత చేసి మీ చిన్నారి పేరు, పుట్టిన తేదీ, తల్లిదండ్రుల పేర్లు, చిరునామా వంటి వివరాలు పంపడమే. e mail ద్వారా కూడా ఫొటోలు పంపవచ్చు. ప్రజాశక్తి శుభాకాంక్షలతో మీ చిన్నారి పుట్టిన రోజును ఆనందంగా జరుపుకోండి.

పంపవలసిన చిరునామా:
హ్యాపీ బర్త్‌డే, స్నేహ, ప్రజాశక్తి ఆదివారం
అనుబంధం,
1-1-298/4, స్ట్రీట్ నెం.1,
అశోక్ నగర్, హైదరాబాద్-20
e mail: happybirthday_prajasakti@yahoo.com

ఈ సంచికలో...

టపా ...	2
మనసా తెలుసా	3
టర్నింగ్‌పాయింట్	4
సలహాలు ...	5
ఇంటి సంగతులు ...	6
క్యాంపస్ ఛాట్ ...	10
సినిమా కబుర్లు ...	11
బాలనేస్తాలు ...	12
అట్టమీది కథ ...	14
మనమూ మన నమ్మకాలు	20
ఓ ఊరి కథ ...	21

ఇంకా,,,

నేర్చుకుందాం రా 7

ఫ్యాబ్రిక్ పేయింటింగ్

కథ 18

ఆ కోపం తీరేనా

సీరియల్ 8

మాధవి

ఆరోగ్యం ...	17
పప్పెట్ ఇంటర్వ్యూ ...	19
అవీ... ఇవీ	22
విజ్ఞానవీచిక ...	23
కొత్త పుస్తకాలు ...	24

మన అతిథిగురించి...



పేరు :	ధర్మవరపు సుబ్రమణ్యం
పుట్టిన తేదీ :	20-9-1954
పుట్టినఊరు :	కొమ్మినేనివారిపాలెం, బల్లికురవ మండలం, ప్రకాశంజిల్లా.
విద్యార్హతలు :	బికామ్
నచ్చినవ్యక్తి :	రాజీవ్‌గాంధీ
నచ్చినఅంశం :	ఎదుటి వ్యక్తికి చేతనైన సహాయం చేయగా వచ్చే సంతృప్తి
వృత్తి :	సినీ నటన ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక మండలి అధ్యక్షుడు.

మనిషి నటించకుండా విలువలతో జీవించాలి

ప్రతి మనిషికి మానవీయ విలువలు ముఖ్యం. అవిలేని జీవితం వ్యర్థం. మానవజీవితంలో విలువలు ఒక భాగమవ్వాలి. నేడు విలువలు గతంలోలాగ లేవు. గతంలో పరిమిత జనాభా ఉండేదికదా...అందువల్ల నాడు మానవ విలువలు నిలకడగా ఉండేవి. దానికి కారణం నాటి ప్రజలు సమిష్టిగా ఉండటమే. నేడు జనాభా బాగా పెరిగిపోయింది. సమిష్టి భావన నశించిపోయింది. వ్యక్తిగత ఆలోచన పెరిగింది. ఈ విధంగా మానవ విలువలు కొంతమేర క్షీణించాయి. ఇది బాధాకరం. పూర్తిగా విలువలు అంతరించిపోయాయని నేను భావించడంలేదు. అయితే కొంత తగ్గిన మాట వాస్తవమే. ప్రస్తుతం ఎవడి బతుకు వాడిదే అన్న భావన బలపడుతోంది. పక్కవాడి కోసం ఆలోచించే పరిస్థితి కరువవుతోంది. మనిషి నిజమైన మానవ విలువలను ప్రదర్శించడంలేదు. మనుషులు ప్రతిక్షణం నటిస్తున్నారు. తోటి వ్యక్తితో స్నేహపూర్వకంగా, మర్యాదపూర్వకంగా మెలిగితే చాలండీ... అక్కడి నుండే మానవీయ విలువలు పెంపొందుతాయి. మానవనీయ విలువలను పాటించారనుకోండి... దానివల్ల వివాదాలకు దూరంగా ఉండొచ్చు. సంతోషకరమైన జీవనాన్ని గడపవచ్చు. అలాకాక విలువలను పాటించక నిత్యం తగాదాలతో వివాదపరమైన జీవనం గడిపాల్సివస్తుంది. అలాంటి బతుకు బతికి సాధించేదేమిటో ప్రతిమనిషి ఆలోచించాలి. అప్పడే విలువలు నిలకడగా ఉంటాయి. ఇక రాజకీయ విలువల గురించి చెప్పడానికేమీ లేదు. సమాజంలో రాజకీయాలు ఒక భాగం. సమాజాన్ని బట్టి రాజకీయాలు మారుతున్నాయి. ఆర్థిక విలువల విషయంలో కొన్ని తారతమ్యాలున్నాయి. అవి సమానమవ్వాలి.

అట్టమీది కథ...

బడికెళ్లాల్సిన వయస్సులో బండెడు భారంతో బతుకు లాగుతున్న ఓ భయంకరమైన బాల కార్మికుల వ్యథ. భారత రాజ్యాంగం బాలల మానసిక వికాససర్వతోముఖాభివృద్ధికి అనేక విధాలుగా కృషి చేస్తోంది. బాల కార్మిక వ్యవస్థను 1930లోనే ప్రపంచ వ్యాప్తంగా నిషేధించారు. బాల్యం బానిసత్వంతో మగ్గుతూనే ఉంది. నేటికీ అనేక షాపుల్లో, హోటళ్లలో వెట్టిచాకిరీ చేస్తూ భయంకరమైన జీవితాన్ని గడుపుతున్నవారు బాలలేనని నిరూపణ అయింది. ఇలాంటి పసిమొగ్గలను బలవంతపు వ్యభిచారం "చైల్డ్ సెక్స్" అనే కుతిపేరిట భయంకరమైన హింసలకు గురిచేస్తున్నారు. రోజులు మారుతూనే ఉన్నాయి. భయంకరమైన శాపం బాలలను వెంటాడుతూనే ఉంది. బాలల గురించి అందించిన ప్రతి విషయమూ మంచి అర్థంతో ఆలోచింపజేసింది.

కర్రా వరప్రసాద్, యలమర్రు కంద్రిక, కృష్ణా జిల్లా



జాగృతం చేస్తున్నారు

'స్నేహ' సంచిక పాఠకుల్లో నూతనోత్సాహాన్ని నింపుతోంది. కొత్త శీర్షికలతో పాఠకలోకాన్ని రంజింపజేస్తోంది. 'ఈ వారం అతిథి'లో సమాజాన్ని జాగృతం చేస్తున్నారు. 'మనసా తెలుసా' అంటూ టీనేజీ యువతీయువకుల్లో ప్రకృతి సిద్ధంగా వచ్చే పరిణామ దశలను వివరిస్తూ బాలబాలికల తల్లిదండ్రులకు మంచి సలహాలిస్తున్నారు. "మాధవి" సీరియల్ 'స్నేహ'కొక ప్రత్యేకాకర్షణ. కథలు వర్తమాన, సామాజిక జీవనానికద్దం పడుతున్నాయి. రాజకీయ వ్యంగ్య రచనలు, కార్టూన్లు సినిమా గత వైభవ పరిచయాలు, బాలల్లో విజ్ఞానాన్ని పెంచే విషయాలు పాఠకులనాలోచింపజేసే విధంగా ఉన్నాయి. నిత్య నూతన శీర్షికలందిస్తున్న ప్రజాశక్తి సంపాదక వర్గానికి నా అభినందనలు.

కేశవా చారి, కడప

దురదృష్టకరం

దౌర్భాగ్య భారత దేశానికి (దు) స్వరాజ్యమొచ్చి 59 సంవత్సరాలు దాటిపోయింది. ప్రతి నవంబరు 14న బాలల దినోత్సవాలైతే ఘనంగా చేసుకుంటాం. బాలకార్మిక వ్యవస్థను రూపుమాపుకోలేకపోతున్నాం. అక్కరకురాని చట్టాలు మాత్రం చేసుకుంటాం... వాటిని అమలువరుచుకోలేకపోవడం మన దురదృష్టకరం. అట్టమీది కథ 'బాలకార్మికులు ఇంకానా...?!' ఆలోచింపజేసింది.

సిరిపురపు సంపూర్ణ చంద్రిక, ఎనికేపాడు.

మానసికోల్లాసం

'మాధవి' సీరియల్ ఎంతో ఉత్కంఠభరితంగా సాగుతోంది. న్యాయసలహాలు నలుగురికీ ఉపయోగకరంగా ఉంటున్నాయి. మనసా...తెలుసా? అంటూనే మానసికోల్లాసానికి పదును పెడుతున్నారు. 'స్నేహ'ం ఎంతో మధురం.

బి. రాజేశ్వర్, పొన్కల్

చూడముచ్చటగా...

స్నేహ చూడముచ్చటగా ఉంది. అట్టమీదికథ ఆలోచింపజేసేలా ఉంది. ప్రతివారం కవర్ పేజీ వీద స్నేహ శీర్షిక పక్కన ఇచ్చే జంట ఫోటోను వారం వారం మార్చగలరు. కొత్త జంట ఫోటో ప్రచురించగలరు. మధ్య పేజీలో ఇచ్చే పేర్లు నెంబర్ల వారీగా ప్రచురించగలరు. సినిమా కబుర్లు ఆసక్తికరంగా ఉంది.

సొల్లేటి సైదాచారి, బాలెంల

గుర్తొచ్చాయి

క్యాంపస్ ఛాట్‌లోని 'చదువా క్రికెట్టా' అనే రచన మమ్మల్నెంతగానో ఆకట్టుకుంది. ఇందులో విద్యార్థుల మనోభావాలను ఇచ్చారు. అవి చదువుతూ స్నేహితులందరమూ ఎంతో సరదాగా గడిపాం. ఇది మమ్మల్ని ఎంతగానో అలరించింది. ఇది చదువుతూ ఉంటే మా ఇంటర్మీడియట్ రోజులు గుర్తొచ్చాయి.

డి.శ్రీవాణి, పి. సింధు, వి. రోహిణి పాల్వంచ

ప్రజాచైతన్యం కోసం మీ ప్రజాశక్తి
అది లేటయిననాడు మాకు నిరాసక్తి
స్నేహ నింపుతుంది మాలో ఆసక్తి
కలకాలం ఉండాలి మీ పత్రికకు ఈ శక్తి

మీ శ్రేయోభిలాషి, జె శ్రావణి, పాల్వంచ

ఆల్ రౌండర్

'సినిమా కబుర్లు' శీర్షికలో 'నవ్వించడమే కాదు ఏడిపిస్తా కూడా' అంటున్న రాజేంద్ర ప్రసాద్ మనోభావాలు తెలుసుకున్నాం. నటకిరీటి ప్రసాద్ కామెడీ హీరోగా నిలదొక్కుకున్నాడు. అలా కూడా విజయం సాధించొచ్చని నిరూపించాడు. 'ఆ నలుగురు' సినిమాలో తాను ఆల్ రౌండర్‌నని నిరూపించుకున్నారు. అట్టమీది కథ 'బాలకార్మికులు ఇంకానా?!' ఆలోచింపజేసేవిధంగా ఉంది. ఏనాటికైనా ఎప్పటికైనా అంటూ శ్రీశ్రీ ఉదహరించిన కవితలోలా "అందమైన బాల్యం" సమస్త పిల్లలందరికీ సంప్రాప్తించాలని అందరం కోరుకుందాం. అన్నెం పున్నెమెరుగని బాల్యంలోనే కదా దైవత్వం ఉండేది.

నేమాన సుభాష్ చంద్రబోస్, శ్రీకాకుళం టౌన్-1

మనసా... తెలుసా?

ప్రతి టీనేజి కుర్రాడు ఆలోచించేది తన చుట్టూ వున్న వ్యక్తులు తన పట్ల ఏ మేరకు ఆసక్తి చూపుతున్నారనేది మాత్రమే. టీనేజి పిల్లలు తమ పట్ల ఎంతో పొసెసివ్‌నెస్‌ని కల్గివుంటారు. అదే సమయంలో తమపట్ల అక్కరతో ప్రతిపాదింపబడే నిబంధనలను అనుసరించడానికి తమవంతు బాధ్యతగా ముందడుగు వేయడానికి సంసిద్ధతను కన్పరుస్తారు.

హిప్నో కమలాకర్

కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్,

ఫోన్ : 9849130141

రూల్స్ సరే... అర్థం కావాలి కదా!

బడికి డుమ్మా

క్లాస్‌లు ఎగ్గొట్టరాదు.

ఏ తల్లికైనా తండ్రికైనా తమ పిల్లలు క్రమం తప్పకుండా కాలేజికి వెళ్తూండాలని, ఏ క్లాసూ మిస్ కాకూడదని వుంటుంది. ఏ రోజు ఏ పాఠం చెప్పేస్తారో పిల్లలు ఎక్కడ వెనుకబడిపోతాడోనని గుబులుచెందుతూంటారు. అంచేతనే క్లాసులు ఎగ్గొట్టరాదనే రూల్‌ని చాలా కఠినంగా అమలు చేయాలని భావిస్తారు. ఇది మంచిదే కానీ దీనిలో వున్న మంచి పిల్లలకు అర్థం కావాలి. పిల్లలకు తమ కెరీర్ పట్ల సరయిన అవగాహన ఏర్పడితే మంచిమార్కులు, ర్యాంకులు తెచ్చుకునే విషయంలో ప్రతిరోజూ క్లాసులకు మిస్‌కాకుండా హాజరు కావడం ఎంత ముఖ్యమో ఇట్టే తెలుస్తుంది. తమ యొక్క యోగక్షేమాల పట్ల ఆప్యాయతతో కూడిన శ్రద్ధ కన్పరుస్తున్న తల్లి దండ్రుల కోసం అయినా ఈ రూల్‌ని పాటించాలని తెలుసుకుంటారు.

మందుకొడితే మనస్సు బాగుపడుతుందా ?

మాదక ద్రవ్యాలు తీసుకోరాదు.

ఈ సమస్య కాలేజి స్థాయి టీనేజి పిల్లలకు ఎక్కువ. సైకాలజిస్టులు చెప్పేదానిని బట్టి చూస్తే మాదక ద్రవ్యాల వినియోగం సాధారణంగా పిల్లలు తమ స్నేహితుల దగ్గర్నుంచి అలవర్చుకుంటారు. ఈ మత్తులో సోలిపోవడం వెనుక వారి వైయుక్తిక కారణాలు బలంగానే వుంటాయి. ఇంట్లో వాతావరణం సరిగ్గా లేకపోవడం, తల్లిదండ్రుల మధ్య ఒద్దిక లేకపోవడం, తమకు తమ పెద్దలకు నడుమ అవగాహన సరిగ్గా లేకపోవడం వంటి అనేక కారణాల రీత్యా ఈ అలవాటును ఆశ్రయిస్తారు. టీనేజి పిల్లలు ఒకటి గుర్తుంచుకోవాలి. తమ మనోభావాల వెనుక ప్రేరణగా నిలిచే అంశాల పట్ల అవగాహనను ఏర్పరుచుకోవాలి. మానసిక అసౌకర్యాలను తొలగించుకోవడానికి ఇలా మాదక ద్రవ్యాలకలవాటు పడడం కాక ఇతర పద్ధతుల ద్వారా ప్రయత్నం చేయాలి. ఉదాహరణకు మీరు మీ ఏకాగ్రతను పెంపొందింప చేసే పలు ప్రక్రియలకు స్థానమివ్వాలి.

నీతి వాక్యాలు చిట్టా ఉండి ఏం లాభం ?

నిజాయితీని విడనాడకూడదు, అబద్ధాలు చెప్పకూడదు

నైతిక సూత్రాలనేవి సామాజిక ఆరోగ్యం కోసం ఏర్పాటు చేయబడినవి. మనం ఉదయం లేచినప్పట్నుంచీ ఎన్నో నీతి వాక్యాలను చెబుతుంటాం, వింటుంటాం. అలాగే ఈ నీతివాక్యాలను మనం చిన్నవయసునుండి కూడా చాలా యాథాలాపంగా వింటూ, తల్లిదండ్రులచే చెప్పించుకుంటుంటాం. బడిలో గోడల మీద రాసినవి చదువుతూ వుంటాం. అయితే మనమెవ్వరం వీటిని అంత సీరియస్‌గా తీసుకోం.....పాటించం. అబద్దాలు చెప్పరాదని పలుమార్లు అంటాం కానీ లేస్తూనే వంద అబద్ధాలాడతాం. ఇక నిజాయతీ ఒక జోకు లాంటిదయిపోయింది. విలువలకు చోటే లేకుండా ఈ సమాజం మారిపోతున్నది. మన పిల్లలు ఈ నైతిక సూత్రాలను పాటించాలంటే వారి చుట్టూ ఈ సూత్రాలను అనుసరించే వ్యక్తులు వుండాలి.

పిల్లలు నైతిక విరుద్ధమైన పనులు చేయరాదు.

వివాహానికి పూర్వం సెక్స్ సంబంధాలు ఏర్పరుచుకోకూడదు.

అశ్లీల చిత్రాలను చూడరాదు.

సమాజంలో వ్యక్తుల మధ్య సరయిన సంబంధ బాంధవ్యాలు నెలకొనేలా, విచ్చలవిడితనాన్ని అరికట్టేందుకు ఈ విలువలు ఏర్పడ్డాయి. ఈ సంగతయితే మనకు బాగా తెలుసుకానీ దీనిని పిల్లలకెలా నేర్పించాలో మాత్రం మనకు అర్థం కాదు. చాలామంది తల్లిదండ్రులు ఈ ప్రశ్నని వేస్తూంటారు. మీడియా వల్లనైతేనేమి, సమాచార విస్ఫోటనం వల్లనైతేనేమి, పాశ్చాత్య నాగరికతననుసరించే మన ప్రాచీన సంస్కృతి మన నరాలలో జీర్ణించుకుని వుండిపోవడం కారణంవల్లనైతేనేమి, లైంగిక స్వేచ్ఛను కోరుకోవడం, అశ్లీల చిత్రాలను చూడడం వంటి పనులకు పాల్పడడం టీనేజి పిల్లల్లో ఎక్కువయ్యింది. ఇప్పుడు మనం మొదలు పెట్టి ఈ నీతివాక్యాలను చెబుతూంటే వాటిని టీనేజి పిల్లలు ఆచరింపదగినంత ప్రాముఖ్యత కల్గిన అంశాలుగా పరిగణించరు. ఈ నైతిక సత్ప్రవర్తన అనేది మొదట్నుంచీ పరోక్షంగా వారి పెంపకంలో సూచింపబడుతూండాలి. ఇంటి వాతావరణంలోనే ఫలానాది తప్పనే భావన, సజెషన్ ఏర్పడాలి. ఇది ఎంత ప్రగాఢంగా వుండాలంటే పిల్లలు టీనేజికి వచ్చిన తర్వాత ఎవరి ప్రమేయం ఎంత గాఢంగా వున్నా వారు తమ వైఖరిని వదులుకోలేనంత ధృఢంగా వుండాలి.

చెడు పనులు చేసే వారితో తిరగకూడదు.

ఎవరితో స్నేహం చేయాలో, ఎవరితో స్నేహం చేయకూడదో, ఏ స్నేహం ఎటువంటి పరిణామాలకు దారి తీస్తుందో టీనేజ్ పిల్లలకు తెలియదు. ఈ విషయంలో వారికి పెద్దవాళ్ళు మాత్రమే తగిన సలహా, మార్గదర్శకత్వాన్ని అందివ్వగల్గుతారు. ఒకర్ని నమ్మడం విషయంలో టీనేజ్ పిల్లలు ఏ మాత్రం సంకోచం లేకుండానే ఇట్టే నమ్మేయడం మొదలుపెడ్తారు. అప్పుడు ఫలానా వ్యక్తి చెడ్డవాడని పనిగట్టుకుని చెవిలో ఎంతగా పోరు పెట్టిన అది వారి నమ్మకాన్ని సడలింపచేసేంతగా పనిచేయదు. పిల్లలు ఎవరికి వారే తమంతట తాముగా ఒక ఫలితాన్ని పొందితేనే తప్పు తెలుసుకోలేరు. అయితే మనం ఈ విషయంగా పిల్లలకు తగిన గైడెన్స్ ఇవ్వలేని స్థితిలో ఉన్నామని భావించడం కూడా సరి కాదు. చెడును గురించి వారికి అవగాహన కలిగేలా, పరోక్షపద్ధతిలో వారికి మనం సూచనలను ఇవ్వచ్చు. ఎవరికైనా, ఎప్పుడైనా ఇటువంటి అనుభవాలు ఎదురైతే వాటిని ఉదాహరణలుగా పిల్లలకు చూపించి వారిని మరింత అప్రమత్తంగా ఉండాలని తెలుసుకునేలా చేయవచ్చు.

టర్నింగ్ పాయింట్

విభిన్న భాషలు మాట్లాడే ప్రజలను కలగాపులగం చేసి పాలించడం, వలస పాలకుల అవసరాలను తీర్చింది. కానీ, విభిన్న భాషాసంస్కృతులు దీనివల్ల అభివృద్ధికి నోచుకోలేదు. అందుకే ఒక భాష మాట్లాడే ప్రాంతానికి ఒక ప్రత్యేక రాష్ట్రం ఏర్పడాలన్న డిమాండ్ ఆరంభమైంది.

వకుళాభరణం రామకృష్ణ

ఓ మహనీయుడి ఆత్మార్పణం...



ఇది ఆంధ్రప్రదేశ్ స్వర్ణోత్సవ సంవత్సరం. కోస్తా, రాయలసీమ, తెలంగాణా ప్రాంతాల మూడింటి సమైక్య రూపంలో, తెలుగు జాతి చిరకాల వాంఛ ఫలించి అర్ధ శతాబ్దం పూర్తయింది. 1953లో మొదటిసారిగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. ఆ తర్వాత 1956లో దేశంలోని ఇతర ప్రాంతాలతో పాటు, భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడిన ప్రక్రియలో భాగంగా, హైదరాబాద్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది.

ఆంగ్లేయపాలనలో, స్వదేశీ సంస్థానాలు మినహా దక్షిణాది రాష్ట్రాలన్నీ కలిసి మద్రాసు ప్రెసిడెన్సీగా ఏర్పడ్డాయి. మద్రాసు నగరం దీనికి రాజధాని. మద్రాసు ప్రెసిడెన్సీలో తమిళులు, కన్నడిగులు, మలయాళీలు, తెలుగు మాట్లాడే ప్రాంతాలు కలిసి వుండేవి. విభిన్న భాషలు మాట్లాడే ప్రజలను కలగాపులగం చేసి పాలించడం, వలస పాలకుల అవసరాలను తీర్చింది. కానీ, విభిన్న భాషాసంస్కృతులు దీనివల్ల అభివృద్ధికి నోచుకోలేదు. పైగా ఒక ప్రాంతం మరొక ప్రాంతంపై అజమాయిషీ చెలాయించింది. దానిమూలంగా ఆర్థిక ప్రయోజనాలు దెబ్బతిని, ప్రాంతీయ అసమానతలు పెరిగాయి. దీంతో ప్రాంతీయ విభేదాలు పెచ్చరిల్లాయి. అందుకే ఒక భాష మాట్లాడే ప్రాంతానికి ఒక ప్రత్యేక రాష్ట్రం ఏర్పడాలన్న డిమాండ్ ఆరంభమైంది. రాష్ట్రంలో ఇందులో భాగంగా తెలుగు మాట్లాడే ప్రజలున్న ప్రాంతాలన్నింటినీ కలిపి ఒకే రాష్ట్రాన్ని ఏర్పర్చాలన్న కోర్కెను, తొలిసారిగా 1913లో బాపట్లలో జరిగిన మహాసభలో తీర్మానించారు. "విజ్ఞాన చంద్రికామండలి" ఆధ్వర్యంలో, కొమర్రాజు లక్ష్మణరావు సంపాదకత్వంలో, ఆంధ్రుల చరిత్ర వెలువడింది. గుంటూరు పట్టణంలో యువజన సాహిత్య సంఘం నిర్వహించిన కార్యక్రమాలు ఈ ఉద్యమానికి వూపిరిపోశాయి. కొండ వెంకటప్పయ్య, ఉన్నవ లక్ష్మీనారాయణ, టంగుటూరి ప్రకాశం, పానగల్ రాజా, భూపతి రాజు వెంకటపతిరాజు మొదలగు ఎందరో నాయకులు ఉద్యమానికి అండగా నిలిచారు. 1937లో జనరల్ ఎన్నికల్లో కొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. అయినప్పటికీ మద్రాసు ప్రెసిడెన్సీ ప్రధానిగా వుండిన చక్రవర్తుల రాజగోపాలాచారి(రాజాజీ) వ్యతిరేకత కారణంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడలేదు.

1946లో దేశ స్వాతంత్ర్యం సిద్ధిస్తుందన్న తరుణంలో, అఖిలభారత కాంగ్రెస్ కమిటీ, జవహర్‌లాల్ నెహ్రూ, వల్లభాయ్‌పటేల్, పట్టాభి సీతారామయ్యలతో ఒక కమిటీ ఏర్పడింది. ఈ కమిటీ (జెవిపి రిపోర్టు) మద్రాసు నగరం మినహా వివాదరహిత ప్రాంతాలతో ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది. మద్రాసు నగరం లేని రాష్ట్రాన్ని ఆమోదించం అని టంగుటూరు ప్రకాశం తెగేసి చెప్పడంతో, ఆంధ్రరాష్ట్ర నిర్మాణం వాంఛ కొండెక్కింది. ఆంధ్రులు తీవ్ర ఆశాభంగానికి గురయ్యారు.

నిజాం పాలనలో ఉన్న హైదరాబాద్ రాష్ట్రంలో (నేటి తెలంగాణా) తెలుగు మాట్లాడే ప్రజలు భాషా చైతన్యంతో పాటు సాంస్కృతిక రంగంలో ముందంజ వేస్తూ వచ్చారు. ఆంధ్ర మహాసభ కార్యక్రమాలు, గోల్కొండ పత్రిక కల్పించిన చైతన్యంతో, 1948 నాటికి వీర తెలంగాణా ఉద్యమ సారధ్యంతో పాటు, భారత యూనియన్ సైన్యాలు కలిసి హైదరాబాద్‌ను విమోచనం చేశాయి. ఆ విధంగా హైదరాబాద్ రాష్ట్ర ఏర్పాటుకు తోడ్పడ్డాయి. నిజాంపాలన అంతమైంది. ఆనాటి నుండి తెలుగు ప్రజలందరితో కలిపి, విశాలాంధ్ర ఏర్పడాలన్న నినాదం బలంగా ముందుకొచ్చింది. కమ్యూనిస్టు ఉద్యమం ఈ నినాదాన్ని ప్రముఖంగా ప్రజల్లోకి తీసుకెళ్ళింది. 1940వ దశకంలోనే కమ్యూనిస్టు నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య 'విశాలాంధ్రలో ప్రజారాజ్యం' మకుటంతో ఒక గ్రంథాన్ని కూడా ప్రచురించారు.

ఇదిలా ఉండగా... 1952 నాటికి ఆంధ్ర రాష్ట్ర ఉద్యమం తీవ్రరూపం దాల్చింది. స్వామి సీతారాం, తెనాలికి సమీపంలోని కావూరు వినయాశ్రమంలో ఆమరణ నిరాహార దీక్ష 35 రోజుల పాటు చేసి తర్వాత విరమించాడు. దీంతో మరోసారి ఆంధ్రులు భంగపడ్డారు.

సరిగ్గా ఈ తరుణంలోనే ఆంధ్రోద్యమం ఒక గొప్ప మార్పుకు లోనయింది. పొట్టి శ్రీరాములు ఒక సామాన్య కాంగ్రెస్ కార్యకర్త, గాంధేయవాది. మహాత్ముడి సిద్ధాంతాలను తు.చ. తప్పకుండా పాటించిన నియమశీలి. ఖద్దరు ఉద్యమం, హరిజన సేవా కార్యక్రమాల్లో, తృణమూల స్థాయిలో పాల్గొన్నారు. నిరాడంబరత్వానికి మారుపేరు. ఆంధ్రదేశంలో గాంధీ స్మారకనిధికి సంచాలకుడుగా పనిచేశారు. ఆంధ్ర రాష్ట్రసిద్ధి కోసం తీర్మానించుకొని, మద్రాసు నగరానికి ప్రయాణం కట్టాడు. 1952 అక్టోబర్ 19 నాడు ప్రశాంత వాతావరణంలో నిరాహార దీక్షకు పూనుకున్నాడు. పచ్చి మంచినీళ్ళు మినహా ఏమి తీసుకోలేదు. రోజులు గడిచాయి. శ్రీరాములు ఆరోగ్య పరిస్థితి క్షీణించింది. పరిష్కారం కన్పడకపోగా, మద్రాసులేని రాష్ట్రం వద్దని టంగుటూరు ప్రకాశం ప్రభృతులు, రాయలసీమ జిల్లాలు మద్రాసులోనే వుండాలని నీలం సంజీవరెడ్డి ప్రభృతులు సమస్యను మరింత జటిలం చేశారు. ఈలోపు పుణ్యకాలం దాటిపోయింది.

డిసెంబర్ 15, 1952న శ్రీరాములు పరిస్థితి ఆందోళనకరంగా మారింది. వాంతులవ్వడం, నాడి వేగం పెరగడంతో ఆయన అపస్మారక స్థితికి చేరారు. ఆ రాత్రి 11.23 గంటలకు పొట్టి శ్రీరాములు అమరుడయ్యాడు. ఆయన మరణవార్త దావానలంలా వ్యాపించింది. పౌర జీవితం స్తంభించిపోయింది. ఎక్కడి రైళ్ళు బస్సులు అక్కడ ఆగిపోయాయి. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు పనిచేయడం మానేశాయి. విజయవాడ, గుంటూరు లాంటి పట్టణాల్లో ప్రభుత్వం పని చేయడం మానేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి, ఆంధ్ర రాష్ట్ర నిర్మాణాన్ని (మద్రాసు మినహా) ప్రకటించింది. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం రాష్ట్రాన్ని సాధించింది. ఆంధ్రుల చరిత్రలో శ్రీరాములు అమరజీవిగా నిలిచిపోయారు. 1956లో హైదరాబాద్ రాష్ట్రాన్ని కలుపుకొని, ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. కానీ, ప్రజారాజ్యం ఇంకా ఆంధ్రులు సాధించుకోవాల్సి ఉంది. ❐

పెళ్ళైన కూతురుకివ్వరు

మా నాన్నగారు గ్రామీణ ప్రణాళిక శాఖలో అటెండరుగా పని చేసేవారు. జులై 18, 2002న గుండెపోటుతో మరణించారు. మా నాన్నగారికి నేను ఒక్కతినే కూతుర్ని. డిగ్రీ పూర్తి చేశాను. వివాహమైంది. నేను పుట్టిన తర్వాత మా నాన్నగారు మా నుండి విడిపోయి వేరే స్త్రీతో ఉన్నారు. ఆమెకూ ఓ కూతురుంది. వివాహమయింది. మా నాన్నగారు రిటైరైనపుడు వచ్చే డబ్బులను, పెన్షను ఇరువురం చెరి సగంగా పంచుకోవాలని నాన్నగారున్నప్పుడే ఓ నోటు రాసుకున్నాం. ఒక వేళ మా నాన్నగారు మరణిస్తే పూర్తి పెన్షన్ మా అమ్మకి చెందాలని రాసుకున్నాం. రెండు సంవత్సరాలకాయన మరణించారు. మేం రాసుకున్న నోటు ప్రకారం పంచుకొన్నాం. నాకు మా నాన్నగారి ఉద్యోగమిచ్చే అవకాశముందా?

ఎస్.అంజలి, విజయవాడ

జి.ఎల్.నరసింహారావు,
హైకోర్టు న్యాయవాది

దరఖాస్తు... రిజిస్ట్రేషన్

నేను క్లాస్ 4, ఎలక్ట్రికల్ కాంట్రాక్టరుగా పని చేస్తున్నాను. కాంట్రాక్ట్ పనుల కోసం భారత సంచార నిగమ్ లిమిటెడ్ సర్కిల్ ఆఫీసు (చీఫ్ ఇంజనీరు ఆఫీసు) హైదరాబాదు వారికి అప్లికేషన్ ఇచ్చాను గడిచిన సంవత్సరం ఆగస్టు నెలలో దానికి సంబంధించిన డాక్యుమెంట్సు దాఖలు చేశాను. అంతే కాదు రిజిస్ట్రేషన్ ఫీజు 5000/- కూడా చెల్లించాము. అక్కడి అధికారులు అప్లికేషన్ చూడనే లేదు. నేను ఈ సంవత్సరం జనవరినుంచి ఆఫీసుకెళుతున్నాను. జనవరి నెలలో ఆ అధికారి ఇంకా కొన్ని సర్టిఫికెట్లు కావాలన్నారు. వారు కోరినట్లు వాటిని పోస్టు ద్వారా పంపాను. అయితే నా దరఖాస్తు, పోస్టులో పంపిన కాగితాలురిజిస్ట్రేషన్ అయ్యాయో లేదో తెలియదు. ఎలాంటి సమాచారం మాకు పంపలేదు. రిజిస్ట్రేషన్ కానట్లు అయితే నేను కట్టిన ఫీజు అయినా వెనక్కి ఇస్తారా ?

వై. చెన్న కేశవ రెడ్డి,
విజయపురి కాలనీ, కొత్తపేట.

మీకు వివాహమై వేరే ఇంటికి కాపురం వెళ్లపోయారు. చట్ట పరమైన నిబంధనల ప్రకారం వివాహమైన కూతురికి 'కంపాస్సియేట్' అపాయింట్ మెంటివ్వరు. అయితే మీరు మీ అమ్మగారి బాగోగులు చూస్తున్నారని రాశారు. మీ విషయంలో మీ అమ్మగారిని వారి సంరక్షణ, పోషణాభారం చూపించి దరఖాస్తు చేసుకోండి. కచ్చితంగా ఉద్యోగం ఇవ్వాలని లేదు. మీరు కోరుకోవడం తప్పకాదు. ప్రయత్నం చేయండి.

మీ అప్లికేషన్ ఏ స్థాయిలో ఉందో కూడా మీరు సరిగ్గా పరిశీలించట్లేదని కనబడుతోంది. దరఖాస్తులో ఉన్నట్లు అన్ని అర్హతలుంటే మీపేర రిజిస్టర్ అయి ఉందో లేదో మీరు దరఖాస్తు చేసుకున్న అధికారిని, వారిపై అధికార్లను అడిగి తెలుసుకోండి. అప్లికేషన్ ఫాంలో పరిశీలన చార్జీల కింద రుసుముగా జమచేస్తే ఆ సొమ్ము వాపసు రాదు. కాని ధరావత్తు కింద జమచేస్తే తిరిగి పొందే అవకాశం ఉంటుంది. మీరు పెట్టిన దరఖాస్తులో నియమ నిబంధనలు చూడండి. లేదా అధికారులను అడిగి తెలుసుకోండి.

దొంగ... బుద్ధి

"ఇవాళ నా ఫ్రెండు గోపాల్ మనింటికి భోజనానికి వస్తున్నాడు. ఆ టేప్ రికార్డర్, గడియారం లోపల దాచెయ్" అన్నాడు రవి భార్య సుమతితో

"ఏం మీ ఫ్రెండుకు దొంగ బుద్ధులెక్కువా ?" అడిగింది సుమతి.

"మరేం లేదు. వాడి వస్తువులు వాడు గుర్తు పట్టేస్తాడేమోనని" మెల్లగా చెప్పాడు రవి.

- పెండెం జగదీశ్వర్

ఇంటి సంగతులు

వరుసలు నిర్ణయించుకుని పిలుచుకోవడంలో తప్పనిసరిగా కొన్ని సూత్రాలు పాటిస్తే ఇబ్బందులుండవు. ముఖ్యంగా మహిళలు వీటిని మరింత జాగ్రత్తగా పాటించడం కంపల్సరీ.

రుక్మిణి

వరుసలు పెట్టి పిలిస్తే...

మానవ సమాజంలో అనాదిగా సమిష్టి జీవనం కొనసాగుతోంది. కార్పొరేట్ సంస్కృతి రాకముందు ఉమ్మడి కుటుంబాలదే పైచేయి. వైయక్తిక ధోరణి ప్రబలిపోయిన తర్వాత కులాలతో సంబంధం లేకుండా 'వరసలు' పెట్టి పిలుచుకోవడం ఆచారమైంది. పల్లెటూళ్లలో అందరూ ఒకే కుటుంబంలా కలసి ఉండేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి మారిపోయింది.

అయినా ఇప్పటికీ కొద్దిరోజుల పరిచయం తర్వాత మధ్యతరగతి కుటుంబాలలో ఒకరికొకరు ఏదోఒక వరసతో దగ్గరకావడం తప్పనిసరైంది. అది అభద్రతా భావం వల్ల కావచ్చు. అయితే ఈ వావివరసలలో కాస్తంత లౌక్యం పాటించకపోతే కొన్నిసార్లు ఇబ్బందే! అయితే ఈ వరుసలు మొదట చనువుగా ప్రారంభమైంది ఎక్కువగా మహిళల నుండే!

"అన్నయ్యగారూ... మీ బిల్లుతోబాటూ మా కరెంటు బిల్లా కట్టేసేయండి. ఈయనగారికెంత చెప్పినా తలకెక్కడం లేదు...జొరవంటాడు" అని అడిగితే 'ఉహూ' అని నిరాకరించే వారుండకపోవచ్చు.

మరోరకం...

"అమ్మా...అమ్మా...అమ్మమ్మొచ్చిందే"

వినబడగానే వంటింట్లోనుంచి మీరు 'అమ్మ చెప్పాపెట్టకుండా ఎట్లా వచ్చిందా?' అని గాబరాపడిపోతూ హడావిడిగా బయటికొచ్చేస్తారు, తెల్లబోతారు. మీ అయిదేండ్ల పాపవైపు చురచురా చూస్తారు. ఇప్పుడు మీ వంతొచ్చింది. పక్కింటి సరళకు మొన్ననే పెళ్లయింది. ఏదో దూరపు బీరకాయపీచు సంబంధం. ఈ మధ్యనే బయటపడింది. ఆ ఇరవైఏళ్లమ్మాయి సరళ వరసకు మీకు 'పిన్ని' అవుతుందని పరిశోధనల్లో తేలింది. ఆ విషయం మీరు నెమరేసుకుని నవ్వుకున్నారు కూడా! మీ పాప అది తలకెక్కించుకంది. "అమ్మకు పిన్ని అంటే నాకు అమ్మమ్మ అవుతుంది" అని దాని థియరీ. ఇప్పుడు చురచురా చూడడం సరళ వంతు.

"ఓసినీ..ఇడియట్- నువ్వు మరోసారి నన్నిలా పిలవకు- 'ఆంటీ' అను చాలు... ఎవరైనా వింటే బాగుండదు" అని సరళ కసురుకుంటుంది.

ప్రస్తుతం సమాజంలో స్త్రీ పురుషులను వాళ్ల వయసుకన్నా కాస్తంత చిన్న వారు చాలా తేలిగ్గా ఎలాంటి చిక్కూ లేకుండా అవలీలగా వరసకలిపి, ఆంటీ-అంకుల్ అని పిలిచేస్తుంటారు. ఇవి సర్వత్రా సర్వనామాలు. ఇలా పిలవగల వాళ్లకెలాంటి ఇబ్బందీ లేదు. పిలిచిన వాళ్లకూ పిలిపించుకునేవాళ్లకూ, వీటికీ ఓ దండం పారెయ్యాలి.

కాలేజీలో అటు తర్వాత నిరుద్యోగ పర్వంలో ఉన్న యువకులు ఎక్కువగా 'ఏం బావా'అనో, 'ఏందిరా మావా' అనో పిలుచుకోవడమొక అలవాటైపోయింది. ఫ్యాషన్ కూడా! ఫలితం చాలా తెలుగు సినిమాల్లో ఇవి చోటు చేసుకుని 'హాస్యాన్ని' పంచే ప్రయత్నం చేస్తున్నాయి.

వరుసలు నిర్ణయించుకుని పిలుచుకోవడంలో తప్పనిసరిగా కొన్ని సూత్రాలు పాటిస్తే ఇబ్బందులుండవు. ముఖ్యంగా మహిళలు వీటిని మరింత జాగ్రత్తగా పాటించడం కంపల్సరీ.

"అక్కయ్యగారూ?"అని పిలిచారనుకోండి ఆవిడగారు మీ ముందుకాకపోయినా చాటుగా "నాకంటూ ఓ ఏడాది పెద్దదిగానే ఉంది...నేను తనకి అక్కయ్య... ఏంటీ?" అని ఉడుక్కునే వాళ్లు నాకు చాలా మంది తెలుసు.

"నాన్నా...నిన్ను ఏకాంబరం తాతయ్య పిలుస్తున్నారు'' అంటూ పుత్రరత్నం చింటూ గావుకేకపెట్టారు. ఏకాంబరం గారు మొన్నీమధ్యనే ఉద్యోగం నుండి రిటైరైయ్యారు. తానందరికన్నా వయసులో చిన్నవాడినని ఆయన అనుకుంటూ ఉంటారు. ఇది నిరూపించుకునే ప్రయత్నంలో వారం విడిచి వారం క్రమం తప్పకుండా తలవెంట్రుకలను బ్లాక్ డై చేసుకుంటాడు. టక్ చేసుకుని నిటారుగా తిరిగే ప్రయత్నం చేస్తారు. ఆయన భార్యగారు చికాకు పడి "ఏంటీ ఆర్భాటం" అని ఏదైనా అనబోతే మీదపడి కరిచినంత పనిచేస్తారు. అట్లాంటి ఏకాంబరంగారు ఇలాంటి వరస విని భగ్గున మండిపోతారు.

"ఏంట్రా కుర్ర వెధవా...నన్ను తాతయ్యా అని పిలుస్తావురా?" అని కథాకళిలా చిందులేస్తాడు.

"చోద్యం...వాళ్లమ్మ నన్ను పిన్నిగారూ అని పిలుస్తుంది. నేను బిడ్డలాగే చూసుకుంటాను. మరి మీరు వీడికి తాతయ్యగాక ఏమౌతారు!" అని ఏకాంబరం భార్య హాస్యాలాడుతుంది. చివరికి అద్దంలో మోహం మీద ముడుతలను తడుముకుని నరిచేనుకుని చింతాక్రాంతుడై దిగులుగా కుర్చీలో జారగిలపడిపోతాడు.

చింటూగాడు ఆయనగారిని ఏ 'అంకుల్' అనో పిలిస్తే ఈ చిందులూ ఉండకపోయేవి. ఆ లౌక్యం వీడికి తెలియకపోయె. మరికొన్ని సార్లు నిజమైన బంధువుల్నయినా సరైన వరసల్తో పిలిస్తే అదో పెద్ద తతంగమైపోతుంది. దాన్లోనూ కాస్తంత లౌక్యం పాటించాలి.

పక్కింటి లేదా ఎదురింటి కాలేజీ అమ్మాయి ఏదో పనిబడి ...ఏదోక సందర్భాన మిమ్మల్ని "అక్కయ్యా... ఏం చేస్తున్నారు" అని ఆప్యాయంగా పలకరించబోతే మీ వారు మూడ్ చెడగొట్టుకోవచ్చు. "మీ చెల్లి... నాకు మరదలేగా...ఏదో...!" అనే ప్రమాదమూ ఉంది. అందుకని అలాంటమ్మాయి మిమ్మల్ని 'వదినా' అని పిలవడమే బెటరని మీరు అనుకుంటే కొంత సేఫేమో... ❐

నేర్చుకుందాం...రా!

ఫ్యాబ్రిక్ పెయింటింగ్

సండే డెస్క్

"గీతా... ఆవిడ చీరపైన పెయింటింగ్ చూడు... ఎంత బాగుందో... అచ్చం నెమలిలాగే లేదూ..." అంటోంది మాలతి.

"దాన్నే ఫ్యాబ్రిక్ పెయింటింగ్ అంటారు" అని చెబుతోంది గీత ఆవిడ కట్టుకున్న చీర వైపే చూస్తూ....

ఇంతకీ... ఫ్యాబ్రిక్ పెయింటింగ్ అంటే ఏంటి? ఈ ప్రశ్న మీ అందరికీ వచ్చే ఉంటుంది కదూ. అందమైన డిజైన్లను బట్టల మీద చిత్రించడం... వాటికి మరింత అందం చేకూర్చే దిశగా రంగులతో నింపడమే ఫ్యాబ్రిక్ పెయింటింగ్. ఇది దుస్తులను మరింత ఆకర్షణీయంగా తయారుచేస్తుంది. చూపరులు ఇట్టే తన వైపు తిరిగేట్లు చేస్తుంది. మీకూ ఈ ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌తో చూపరులను మీ వైపుకు తిప్పుకోవాలనుందా...

ముందుగా మీరు కోరుకున్న బట్ట మీద ఓ అందమైన డిజైన్ చిత్రీకరించండి. అది పువ్వు, తాజ్‌మహల్ లాంటి కట్టడం ఇలా ఏదైనా కావొచ్చు. డిజైన్ మాత్రం అందంగా ఉండాలి. ఇలా అందమైన డిజైనును బట్టపై వేసిన తర్వాత ఆ బాగాన్ని ఎంబ్రాయిడరీ రింగ్స్ లేదా ఉడెన్ ఫ్రేమ్ మధ్య ఉంచాలి. రింగ్ మధ్యన ఉండే బట్ట చాలా బిగుతుగా ఉండేలా జాగ్రత్త తీసుకోవడం మరిచిపోకండి. ఇప్పుడు మీకు నచ్చిన రంగులను తీసుకోండి. వీటి ఎంపికలో బట్ట తత్వాన్ని, మీరు చిత్రించిన డిజైనును దృష్టిలో ఉంచుకోవడం మర్చిపోకండి.

ఇంకా ఆలోచిస్తున్నారేంటి. పెయింట్ వేయడం మొదలుపెట్టండి మరి. అరె... అలా మధ్యలోంచి వేసేయడమే...? పెయింట్ వేయడం అవుట్ లైన్ దగ్గర నుంచి మొదలు పెట్టాలి. సెంటర్



పాయింట్ దిశగా వేస్తూ రావాలి. కంగారు పడుతున్నారెందుకు? రంగు స్ప్రెడ్ అవుతోందా? రంగులెన్నుకునేటప్పుడే బట్ట గుణం దృష్టిలో ఉంచుకోవాలని చెప్పింది ఇందుకే మరి.

మీ చీర మీద గులాబీ పువ్వులను డిజైన్ చేసుకున్నారా? గులాబీ రంగు లేదే ఎలా అని ఆందోళన చెందుతున్నారా? కోరుకున్న రంగులు దొరికితే మంచిదే... ఒకవేళ దొరక్కపోతే రంగులను కలుపుకోవడం వల్ల మీకు కావాలసిన రంగును పొందొచ్చు. రంగులు కలుపుకోవాలంటే... ఎలా? ముందుగా పూరేకులను తెలుపు రంగుతో పెయింట్ చేయండి. ఆ తరువాత లైట్‌గా ముదురు ఎరుపు రంగును జత చేయండి. ఇప్పుడది గులాబీ వర్ణాన్ని సంతరించుకుంటుంది. ఇలా మీరు లైట్ కలర్స్‌ను పెయింట్ చేసుకోవాలనుకుంటే... ఆయా డిజైన్లకు తగ్గట్లుగా రంగులను మిక్స్ చేసుకోవాలి. వీలైనంతవరకు రంగులు సహజసిద్ధంగా ఉండాలి.

డిజైన్ వేసే పద్ధతులు

సాధారణంగా మీరు ఎంబ్రాయిడరీ లేదా పెయింటింగ్ చేయాలనుకుంటున్నప్పుడు ఏం చేస్తారు? పెయింట్ చేయదల్చుకున్న బట్ట మీద ఓ డిజైన్ వేస్తారు. ఆ డిజైన్‌లో పెయింట్ లేదా ఎంబ్రాయిడరీ వేస్తారు అంతే కదూ...

ఈ ఒక్క పద్ధతే కాదు... డిజైనును బట్ట మీద చిత్రీకరించడానికి అనేక పద్ధతులందుబాటులో ఉన్నాయి. వీటిలో మీరు ఏ పద్ధతినైనా అనుసరించి డిజైన్ చేసుకోవచ్చు. వీటి గురించి తెలుసుకోవాలని ఆరాటపడుతున్నారా? అయితే వచ్చే వారం వరకూ వేచి చూడాల్సిందే మరి. ❐

అత్తగారి తాళాలు

మీ అత్తగారు బీరువా తాళాలు నీ చేతికి చ్చేసిందా ! అదెలా ?" అడిగింది ఆశ్చర్యంగా రమణి కమలను

"ఏముంది మొన్న ఫిట్స్ వచ్చినట్లుగా నటించా. వెంటనే మా అత్తగారు తాళాల గుత్తి నా చేతిలో పెట్టేసింది" గొప్పగా చెప్పింది కమల

- పెండెం జగదీశ్వర్

సీరియల్

మూలం : అనుపమా నిరంజన

అనుసరణ : వి. నాగరత్న

గత సంచికలో...

గాలవుడు తన గురుదక్షిణకవసరమయిన గుర్రాలకోసం మాధవిని మూడవరాజు ఉశీనరుడిని సంవత్సరం పాటు అనుభవించమని ధారవోసాడు. రాజ్యవారసుడుగా తన స్వంత కుమారుడున్నా మాధవి అందానికి ముగ్ధుడైన ఉశీనరుడు, ఆమె అందాన్ని అనుభవించడానికే రెండొందల గుర్రాలు ఇచ్చి ఆమెను పొందాడు. నయనమనోహరమైన మాధవి పొందుకై తపించిపోతూ ఆమెనుంచిన మందిరానికి చేరుకున్నాడు.



(21వ భాగం)

మాధవి పిట్టగోడ దగ్గరున్న ఉయ్యాలబల్లపై కూర్చుని జుట్టు ఆరబెట్టుకుంటోంది.

అప్పుడే వచ్చిన ఉశీనరుడు "దేవత తలస్నానం చేసినట్లుందే" అంటూ పక్కన కూర్చున్నాడు.

మాధవి తలతిప్పి కూడా చూడలేదు.

"నగలేం పెట్టుకోకపోయినా ఎంత అందంగా వున్నావు. సహజసౌందర్యమంటే ఇదే" అన్నాడు ఆమె చేతిని తన చేతిలోకి తీసుకుంటూ.

"మీరు కోపగించుకోనంటే ఓ మాట చెప్తాను రాజా" అంది మాధవి.

చిత్రంగా చూస్తూ "ఏమిటో చెప్పు" అన్నాడు.

"గాలవముని మీకు చెప్పినట్లు లేదు.. నేను ఇద్దరు రాజులతో వుండి వచ్చాను. నేను మీకేం సుఖమివ్వలేను... దయచేసి నన్ను వదిలేయండి"

ఉశీనరుడు ఆశ్చర్యంగా "నువ్వు చెప్పింది నమ్మశక్యంగా లేదు. ఒకవేళ నిజమే అయినా నష్టమేంలేదు. నీకో సంగతి తెలుసా... ఆడవాళ్లు కామించినకొద్దీ మరింత అందంగా తయారౌతారు. రంభ, ఊర్వశుల గురించి వినలేదా? వాళ్ళు దేవలోకపు వేశ్యలట... అందం ప్రస్తావన వస్తే వాళ్ళ పేరే కదా చెప్తారు" అన్నాడు.

ఆ మాటలు కొరడాదెబ్బల్లా తగిలాయామెకి. రాజు చెప్పిన ఉపమానం సరిగ్గానే వుంది. నిజమే, తన బ్రతుకు వేశ్యతో సమానంగానే వుంది. గాలవుడు తన జీవితాన్నిలా భ్రష్టు పట్టించాడు.

"ఆ దేవకాంతల సంగతలా వుంచు. వాళ్ళ గురించి కవులు రాయగా చదవడమే తప్ప మనం చూడలేదు. నీ గతచరిత్ర ఎలా వున్నా నువ్వు అపురూపంగా వున్నావు. నిన్ను సొంతం చేసుకోవాలనేకదా కన్యాశుల్కంకింద రెండొందల గుర్రాలిస్తానని మాటిచ్చింది. ఇప్పుడు నువ్వు నా దానివి, అదొక్కటే గుర్తుంచుకో"

"అది కాదు రాజా, నా మనసు..."

"భోజదేశంలో నా మాట ధిక్కరించే ధైర్యం ఎవరూ చేయలేదు, చేయరు" అన్నాడు గంభీరంగా.

మాధవికి వెన్నులోంచి వణుకు వచ్చింది. తన ప్రయత్నం వృథాప్రయాస అని తేలిపోవడంతో నీరసం ఆవరించింది.

మాధవి భుజంమీద చెయ్యేసి మెల్లగా నడిపించుకుంటూ గదిలోకి తీసికెళ్ళాడు. నెమ్మదిగా ఆమె శరీరాన్ని ఆక్రమించుకున్నాడు.

భయంతో ముడుచుకుపోయిన మాధవిని చూస్తూ "ఇవాళ్టి ఈ తృప్తి మునుపెన్నడూ చవిచూడలేదు. నీకేదైనా మంచి బహుమతి ఇవ్వాలనిపిస్తోంది, ఏమడిగినా కాదనను, ఏం కావాలో చెప్పు" అన్నాడు.

"నన్ను వదిలిపెట్టండి, అంతకంటే ఇంకేమొద్దు"

"అబ్బా... ఏమైనా కోరుకో.. రత్నాభరణాలు, వజ్రాలు పొదిగిన వీణ,

"నల్లరంగు చెవి ఉన్న తెల్లటి గుర్రాలు ఎనిమిది వందలు నాకు గురుదక్షిణగా కావాలి" అన్న గురువు గారి కోరికను ఆ శిష్యుడెలా తీర్చాడో ఈ సీరియల్‌లో చదువుతున్నారు.

చీనాంబరాలు...”

అవేమీ అక్కర్లేదన్నట్లుగా తల అడ్డంగా వూపింది మాధవి.

“సరేలే, రెండ్రోజులుంటే నువ్వే నాకోసం ఎదురుచూస్తావు. అన్నట్లు చంబల్‌నది చుట్టుపక్కల భలే అందంగా వుంటుంది. చెట్లు, గుట్టలు, జలపాతాలతో చాలా అందంగా వుంటుంది. రేపు నిన్నక్కడికి తీసికెళ్తాను. ఆ ప్రకృతికి నువ్వు చిన్నపిల్లలా కేరింతలుకొడ్తావు చూడు” అన్నాడు ఉశీనరుడు.

మాధవి బదులుచెప్పలేదు.

“త్వరలో యుద్ధం మొదలైతే దేనికీ సమయం వుండదు, అసలింత ప్రశాంతత వుండదు” అంటూ కళ్ళు మూసుకున్నాడు ఉశీనరుడు.

* * * *

రోజులు నిర్లిప్తంగా గడుస్తున్నాయి. మాధవికి ఎవరూ చేరువ కాలేదు. ఒక్కరూ ఆత్మీయంగా మాట్లాడరు. రాజు మాత్రం తన కోరిక తీర్చుకోడానికి ఏవో కబుర్లు చెప్తాడుగానీ అందులో ఆమెకేమీ ఆనందం కనిపించదు. దగ్గరివాడుగా తోచడు. దాసీలందరూ కూడా యాంత్రికంగా పనులు ముగించుకుని వెళ్ళడమేతప్ప ఎన్నడూ ప్రేమగా మాట్లాడరు. రాజు, రాణీ అలా ఆజ్ఞాపించారేమోననిపిస్తుంది.

ఉద్యానవనంలో కనిపించిన పిల్లల్ని మాట్లాడించబోతే వాళ్ళేం బదులుచెప్పకుండా దూరంగా వెళ్ళిపోయారు. కాసేపటికి తన బట్టలు ఉతికే దాసీని “ఆ పిల్లలెవరు, చూడముచ్చటగా వున్నారు?” అనడిగింది.

“మహారాణీగారి పిల్లలు”

“రాజుగారికి ఇంకా ఎందరు పిల్లలున్నారు?”

“దాసీలవల్ల కలిగిన సంతానాన్ని తమ పిల్లలుగా భావించరుగా” అంది దాసీ.

తల పంకించి ఊరుకుంది కానీ మనసులో అలజడి రేగింది. ‘రాజైనవాడికి నీతిసూత్రాలేం వర్తించవా? అతడేం చేసినా, ఎలా ప్రవర్తించినా చెల్లిపోతుందా? ఒకరు కాదు, ఇద్దరు కాదు... అనేకమంది భార్యలు. వాళ్ళూ చాలక ఎక్కడ ఏ అందమైన ఆడపిల్ల కనిపించినా తెచ్చి సొంతంచేసుకుంటాడు. ఆఖరికి దాసీజనంతో కూడా సంబంధాలు. ఏమిటిదంతా, ఎవరూ దీన్ని ప్రశ్నించరా? మేఖల ఎంత ఏడ్చింది పాపం?! కంటికి ఇంపుగా వుందని ఒక్కరోజు ఆమెతో గడిపాడట హర్యశ్వుడు. ఆపై ఆమె ముఖం చూడలేదు. ఓ గంటలో రాజు మోజు తీరితే వాళ్ళుమాత్రం ఇక జీవితంలో తోడు లేకుండా ఒంటరితనాన్ని అనుభవించాలి. ఒకవేళ వాళ్ళకి పిల్లలు పుడితే అనామకంగా పెరగాలి. ఎంత అన్యాయం?!’ అని నిట్టూర్చింది. అన్యాయం అనే భావం శూలంలా గుచ్చుకుంది. తనకు జరిగిన అన్యాయం మాటేమిటి? ఎవరికైనా మనసుంటే కాసేపు కంటతడిపెట్టి అయ్యో అనగలరేమోగానీ ఈ అన్యాయాన్ని, ఘోరాన్ని ఎవ్వరూ ఎదురించలేరు. తన పరిస్థితి మాత్రం ప్రపంచంలో వేరెవ్వరికీ రాకూడదు’ అనుకుంది.

మాధవి అలా ఆలోచనల్లో వుండగా “అన్నం తింటారా, వడ్డించనా?” అనడిగింది దేవకి అని పిలవబడే దాసి.

మాధవి మౌనంగా వచ్చి పీటముందు కూర్చోగా “ఇవాళ నా దిష్టి తగిలేట్లుంది, చాలా బాగున్నావమ్మా” అంది.

మాధవి తెచ్చిపెట్టుకున్న నవ్వుతో దేవకివంక చూసింది.

“అమ్మా, ఇందాక మీరు మాట్లాడిన ఉమ మహారాణిగారి పుట్టింటినుండి వచ్చినది. ఆమెనేమీ అడక్కపోవడం మంచిది. చాలా జిత్తులమారి.. అందరూ ఆమె గురించి భయపడతారు. ఏమీ లేకుండానే ఏదేదో సృష్టించి చెప్తుంటుంది” అంది.

‘రాజైనవాడికి నీతిసూత్రాలేం వర్తించవా? అతడేం చేసినా, ఎలా ప్రవర్తించినా చెల్లిపోతుందా? ఒకరు కాదు, ఇద్దరు కాదు... అనేకమంది భార్యలు. వాళ్ళూ చాలక ఎక్కడ ఏ అందమైన ఆడపిల్ల కనిపించినా తెచ్చి సొంతంచేసుకుంటాడు. ఆఖరికి దాసీజనంతో కూడా సంబంధాలు. ఏమిటిదంతా, ఎవరూ దీన్ని ప్రశ్నించరా?

మాధవి అయోమయంగా చూడటంతో “మీ మంచికోసం చెప్తున్నాను, తర్వాత మీ ఇష్టం.. మీరు రాజుగారిమీద కుట్రచేస్తున్నారని చెప్పినా ఆశ్చర్యంలేదు” అంది దేవకి.

ఆ మాటతో మాధవి బెదిరిపోయింది. ‘ఆత్మీయులే లేరని బాధపడుతుంటే ఇలా కూడానా?! చారునేత్ర, మేఖల మాదిరి వీళ్ళెవ్వరిలో స్నేహగుణంలేదా? అనుకోగానే ముద్ద దిగలేదు. చారునేత్ర తనతో రావడానికి సిద్ధపడిందంటే అది కదా సిసలైన స్నేహం. నేత్రా... నువ్వూ, అవ్వా బాగున్నారా? నన్నెప్పుడైనా గుర్తుచేసుకుంటున్నారా? ఈ ప్రపంచంలో మీరు తప్ప నావాళ్ళంటూ ఇంకెవరూ లేరు. కానీ.. మీరు కూడా కలవలేనంత దూరంలో వున్నారు. జీవితంలో మళ్ళీ మిమ్మల్ని చూస్తానో లేదో?! నా గుండె పగిలిపోతున్నట్లుంది. ఒక్కసారి.. ఈ దుఃఖాన్ని పంచుకోడానికైనా మీ దగ్గరికి రాలేను.. ఏం జీవితం ఇది?! ఈ బాధను తట్టుకోలేకపోతున్నాను, చావైనా త్వరగా రాదే?’ అనుకుని కళ్ళు మూసుకుంది.

దేవకికి మాధవి అంతరంగమేం అర్థంకాలేదు కానీ “చల్లారిపోతుంది, తినమ్మా... మరి కాసేపట్లో రాజుగారు వచ్చేస్తారు కూడా.. రాజుగారు వచ్చేసరికి కింద సిద్ధంగా వుంటేసరి, లేకుంటే బాగా కోపమొస్తుంది” అంది.

మాధవికి ఎక్కడికీ వెళ్ళాలని లేదు, అయినా రాజుగారి ఆదేశం కనుక తప్పదు. ఆరావళిపర్వతాలను చూసేందుకు వెళ్ళాలని నిశ్చయించారు. ఆయన ఆజ్ఞను ఎవరూ తూచ తప్పరు. దాసీజనమొచ్చి ఇందాకే ప్రత్యేకంగా అలంకరించి వెళ్ళారు.

సగంసగం తిని చేతులు కడిగేసుకుంది మాధవి.

కొద్దిసేపట్లో హడావిడి మొదలైంది. దాసీజనం అటూఇటూ పరుగులెత్తారు. మాధవిని చేయిపట్టుకుని తీసికెళ్ళారు.

ఉశీనరుడు తెల్లగుర్రాల బంగారురథంలో వచ్చి, మాధవికి చేయందించి ఎక్కించుకోగా రథం వాయువేగంతో బయల్దేరింది. వెంట అంగరక్షకుల గుర్రాలు దౌడుతీశాయి.

... ఇంకా ఉంది

మాధవి అందంతో తప్ప అంతరంగం పట్టించుకోని ఈ రాజుతోనన్నా ఆమె నిర్బంధ ప్రణయం తప్పుతుందా? వారసుడు కావాల్సిన అవసరం లేని ఉశీనరుడు మాధవికి కొడుకు పుడితే వేరుచేయకుండా ఆమెతోనే పంపేస్తాడా? ఆమె ఇష్టాయిష్టాలతో పనిలేకుండా ఏర్పాటుచేసిన ఆరావళీపర్వత ప్రాంత విహారం మాధవికి ఆహ్లాదాన్నిచ్చిందా?

వచ్చే సంచికలో...

అనుమానమే...

“మీ ఆయన నుండి ఎందుకు విడాకులు కోరుకుంటున్నారు?” ప్రశ్నించాడు లాయర్

“ఆయన చాలా అనుమానం మనిషండి” చెప్పింది సరోజ

“అలాగా ! ఐతే ఆయన మిమ్మల్ని వేధించిన ఒక సంఘటన చెప్పండి ” అడిగాడు లాయర్

“ ఓ రోజు చల్లగాలి కోసం డాబా పైకి వెళ్లి నిలబడ్డాను. మా ఆయన వచ్చి, ఏమే అంగారక గ్రహవాసులతో అక్రమ సంబంధం పెట్టుకున్నావా అంటూ కొట్టాడు” చెప్పింది సరోజ.

- పెండెం జగదీశ్వర్

క్యాంపస్ ఛాట్

'ఎవరన్నా కామెంట్ చేస్తే ప్రశ్నించడానికే ధైర్యంలేని మనకు, అన్యాయాన్నెదిరిస్తూ... ముందుకు దూసుకెళుతున్న వాళ్లకూ ఎంత తేడా'

కె. శివలీల

చదువుతో పాటే...

వందలాది మంది విద్యార్థులు... ప్రవాహంలా సాగిపోతున్నారు. ఉత్సాహంతో దూసుకెళుతున్నారు. ట్రాఫిక్... వారి ప్రవాహానికడ్డుకట్ట వేయలేకపోయింది. వారినదుపు చేయడం మావల్ల కాదన్నట్లు వాహనాలన్నీ ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ముున్ముందుకు సాగిపోతున్న ఆ విద్యార్థులను వాహనాల్లోని వారంతా విస్మయంగా, ఆరాధనగా చూస్తూనే ఉన్నారు. 'మనలా చదువుకుంటూనే... మనందరికోసం పోరాటాలు చేస్తూ వారు తమ ప్రత్యేకతను చాటుకుంటున్నారు కదా' అని కొందరు విద్యార్థులనుకుంటే... మరికొందరు 'ఎవరన్నా కామెంట్ చేస్తే ప్రశ్నించడానికే ధైర్యంలేని మనకు, అన్యాయాన్నెదిరిస్తూ... ముందుకు దూసుకెళుతున్న వాళ్లకూ ఎంత తేడా' అని బేరీజు వేసుకున్నారు. 'కొంచెం దూరం నడిస్తేనే వేలాడిపోతామే... ఈ మండుటెండలో వారెంత దూరం నుంచి నడిచొస్తున్నారో... అయినా వారి ఉత్సాహం ఇసుమంతైనా తగ్గలేదు' అనుకున్నారు ఇంకొందరు. కళ్లముందే వారు తమను దాటి వెళ్లిపోయినా... ఈ ఆలోచనలు మాత్రం ఆ విద్యార్థుల వెన్నంటే ఉన్నాయి.

ఇంతకీ ఈ విద్యార్థులెవరిని తమతో పోల్చుకుంటున్నారు? మీరూహించింది నూటికి నూరుపాళ్లూ నిజం. ఎస్ఎఫ్ఐ 12 వ జాతీయ మహాసభల సందర్భంగా హైదరాబాదుకొచ్చిన వివిధ రాష్ట్రాల ఎస్ఎఫ్ఐ విద్యార్థులను. ఈ విద్యార్థులందరికీ వారి తల్లిదండ్రులనుంచి సమాజం నుంచి ఎలాంటి స్పందన లభిస్తుంది? అది ప్రతికూలంగా ఉందా... అనుకూలంగా ఉందా? వీరు దాన్నెలా తీసుకుంటారు? తెలుసుకోవాలనుకుంటే... "నాకు మొదట్లో ఈ ఉద్యమాలంటే సరైన అభిప్రాయం లేదు. చదువుకునే వయసులో వీరెందుకిలా సమయాన్ని వృధా చేసుకుంటారు అనుకునే దాన్ని. ఓ సారి కరువు సందర్భంగా ఫీజులు కట్టలేకపోతున్నామనీ, వీటిని రద్దుచేయాలని విద్యార్థులు ఆందోళనలు చేపట్టారు. ఫలితంగా ప్రభుత్వం ఆ సంవత్సరం ఫీజులను మినహాయించింది. అప్పటినుంచి నాకు ఈ ఉద్యమాల విలువ తెలిసింది అని చెబుతున్న మంజు మైక్రో బయాలజీ విద్యార్థిని.

"నాక్కూడా ఎస్ఎఫ్ఐలో చేరానే ఉండేది. దీనికి మా ఇంట్లో వాళ్లు అంగీకరించలేదు. చదుకోవాల్సిన వయస్సులో ఉద్యమాలేంటి అంటారు. పోరాటాల్లో పడితే చదువు నెత్తికెక్కదు అని వాపోతారు. నేనెంత సర్దిచెబుదామని ప్రయత్నించినా వారు వినట్లేదు. ఇలా ఉత్సాహంగా పోరాటాల్లోనూ, ఉద్యమాల్లోనూ పాల్గొంటున్న వారిని చూస్తే... నేనూ వీరిలా ఉండలేకపోతున్నాననే బాధ నన్ను ఒక్క నిమిషం వెంటాడుతుంది" అని చెబుతోంది శాంతి. ఈమె నిజాం కాలేజీ విద్యార్థిని. వీరిరువురి అభిప్రాయాలిలా ఉంటే... రెడ్డీస్ కాలేజీ విద్యార్థిని నాగమణికెదురైన అనుభవం విభిన్నంగా ఉంది. అదేంటంటే... "ఆ రోజే నా టెన్త్ రిజల్ట్స్ వచ్చాయి. నేను ప్యాసయ్యాను. మా వాళ్లెవరూ పదోతరగతికన్నా ఎక్కువ చదువుకోలేదు. ప్యాసైన ఆనందమొకవైపు, తరువాత ఏం చదవాలి, ఏ కాలేజీలో చేరాలి అన్న ఆందోళన మరోవైపు నన్నొక చోట నిలబడనీయలేదు. నా మెమో, సర్టిఫికేట్స్ పట్టుకుని సన్కాల్లో అటు ఇటు తిరుగుతున్నాను. అది చూసిన ఎస్ఎఫ్ఐ విద్యార్థులు నా దగ్గరకొచ్చారు. తమ సాయమందించారు. నేను కాలేజీలో చేరాను. ఆ తర్వాత ఎస్ఎఫ్ఐలో జాయిన్ అయ్యాను. పెద్ద ఆశయాలేం అప్పట్లో నాకు లేవు అని చెప్పడం కన్నా అంత విస్తృతమైన పరిధీ, ఆలోచనా శక్తీ ఆ రోజుల్లో నాకు లేవనే చెప్పాలి. ఆ రోజు... ఎస్ఎఫ్ఐ విద్యార్థులందరూ బాయ్‌కాట్ చేస్తున్నారు. నేను కారణమడిగితే 'శ్రీ చైతన్యలో విశాఖ అనే విద్యార్థి చనిపోయాడు' అని చెప్పారు. నాకింతకు మించి ఏమీ తెలీదు. నేనూ వారితో పాటు బాయ్‌కాట్‌లో పాల్గొన్నాను. ఇంటికెళ్లిన తర్వాత అమ్మానాన్నలు బాగా తిట్టారు. 'అందులో ఎందుకు జాయినయినవే... నీకేమొస్తది? సదువొద్దు... ఏమొద్దు ఇంట్లో ఉండి పనిజేసుకో... సల్లగుంటవ్' అని ఒకటే సణుగుడు. అప్పట్లో వాళ్ల మాటలు కొత్తగా అన్పించినా... ఇప్పుడు అలవాటైపోయింది. ఇంతకు ముందు ప్రతి దానికీ భయపడేదాన్ని. ఏం మాట్లాడితే ఏమనుకుంటారోనని ఆందోళనపడుతూ ఉండేదాన్ని. ఎస్ఎఫ్ఐలో చేరిన తర్వాత నాలో చాలా మార్పొచ్చింది. ఎలా ఉంటే సమాజంలో బతగ్గలమో ఒక స్పష్టమైన అవగాహనేర్పడింది. ప్రభుత్వ విధానాలు, తీరుతెన్నులు, అది అమలుచేస్తున్న సంస్కరణలను తెలుసుకోగలుగుతున్నా. ప్రజలపై సంస్కరణల ప్రభావమెలా ఉంటుందో కూలంకుషంగా అవగాహన చేసుకోగలుగుతున్నా. ఈ విషయాలన్నీ తెలుసుకునే వారు ఇతరుల్లోకూడా ఉంటారు... మేం వీటన్నింటికీ వ్యతిరేకంగా పోరాడగలుగుతాం... ఇదే మాకూ ఇతర విద్యార్థులకు మధ్య తేడా. నేను ఎస్ఎఫ్ఐ ఉద్యమాల్లో పాల్గొనడాన్ని మా అమ్మానాన్నలు వ్యతిరేకించారు... ఇప్పటికీ వ్యతిరేకత ఆగిపోయిందా... ఆ పవనాలు వీస్తూనే ఉన్నాయి. చుట్టుపక్కల వాళ్లు నన్ను 'రౌడీరాణి' అంటారు. ఇవన్నీ నేను మామూలుగానే తీసుకుంటా" అంటోంది నాగమణి. విద్యార్థులపై జరిగే అన్యాయాన్ని ధైర్యంగా ఎదిరించాలని మీకూ అనిపిస్తోంది కదూ... మరింకెందుకాలస్యం. వ్యతిరేకతలను వ్యతిరేకిస్తూ... మీ మార్గాన్ని సుగమం చేసుకోవడమే ఇప్పుడు మీ లక్ష్యం. ❒



సినిమా కబుర్లు

చందు

నవ్వులు పూయించే రాజేంద్రప్రసాద్ ఏడిపించగలరనే విషయాన్ని 'ఆ నలుగురు' మరోసారి రుజువు చేసింది. తెర వెనకే కాకుండా నిజ జీవితంలోనూ హాస్య చతురతను ప్రదర్శించగలరు. గత రెండు వారాలుగా మనతో చెబుతున్న సినిమా ముచ్చట్లలో ఈ ఆఖరిభాగంలో ఏం చెబుతారో విందాం మరి!



'ఆ నలుగురు' మొదలు మాత్రమే

మంచి నటుడిగా గుర్తింపుపొందడానికి ఇండస్ట్రీ ఇంతకాలం నీకు ఉపయోగపడింది. ఇప్పుడు రాజేంద్రప్రసాద్ ఇండస్ట్రీకి ఉపయోగపడాలి' అని నా మనసు క్లియర్‌గా చెబుతోంది. 'ఆ నలుగురు' చిత్రంలో నటించడమంటే ఇంతవరకూ నన్ను ఆదరించి అభిమానించిన ప్రేక్షకుల రుణం తీర్చుకోవడమే. 'ఆ నలుగురు' కేవలం మొదలు మాత్రమే. ఈ క్యారెక్టర్ చేసినందుకు నేను ఆర్టిస్టుగా పొందిన తృప్తి కన్నా మనిషిగా పొందిన సంతృప్తే ఎక్కువ. నా మనసుకు కూడా ఎక్కడో నచ్చింది. మొత్తం మీద రఘురాం అంత మంచివాడ్ని కాకపోయినా ఆయనలా ఉండడానికి ప్రయత్నం చేస్తున్నాను. 'ఆ నలుగురు' చూసిన చిన్న పిల్లలు 'అంకుల్ మీరు భలే యాక్ట్ చేశారు' అన్నారంటే నేను రెగ్యులర్ సినిమాల్లో కనబడడానికి, ఈ క్యారెక్టర్‌కి తేడా వాళ్ళకి కనిపించింది అని అర్థం. ఇలాంటి ఎన్నో మంచి చిత్రాలు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. దానికి కోసం కష్టపడుతున్నాను. ఇంతకన్నా మంచి కథను తయారు చేసే పనిలో మదన్ ఉన్నాడు. ఇతను చిన్నవాడైనా జీవితాన్ని కాచివడపోసినవాడిలా డైలాగ్స్ రాశాడు. 'ఆ నలుగురు'లో ఓ సన్నివేశంలో 'ఏంటినాన్నా మీ పద్ధతి' అని కొడుకంటే, 'పద్ధతి అనేది పెళ్ళాం లాంటిదిరా. అస్తమానం మారిస్తే బాగోదు' అని అంటాను. ఇది రాయాలంటే ఎంతో అనుభవం కావాలి. ఈ డైలాగ్స్ చదివేటప్పుడు ఆశ్చర్యపోయాను. నేను యాక్ట్ చేసేటప్పుడు అతనికి ఆశ్చర్యం. "నేననుకున్న రఘురాం కనబడుతున్నాడు సార్" అన్నాడు.

మాటవరసకి యన్.టి.ఆర్.తో ఒకటి చెప్పా

'దేవుడి పాత్రలంటే నేనే ఎందుకు గుర్తుకొస్తాను. ఆ మాదిరిగా ఫలానా రాజేంద్రప్రసాద్ అనిపించుకునేలా నీకు నువ్వు ఏమన్నా ట్రాక్ పెట్టుకోపోతే పరిశ్రమలో లాంగ్ హీరోగా స్థిరపడలేవు. అందుకే నీకంటూ ప్రత్యేత ఉండాలి. అదేంటో నువ్వే ఆలోచించుకో' అని యన్.టి.ఆర్. అన్నారు. తర్వాత చార్లీచాప్లిన్ ఫెస్టివల్ చూడడం నేను దేనికి పనికొస్తానో నిర్ణయించుకోవడం జరిగింది. ఆ సంగతి ఇలా ఉంచితే... మాటవరసకి అన్నగారికి నేనొకటి చెప్పాను. నేను ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ తీసుకుంటుండగా 'మేమంతా ఏం నేర్చుకుని వచ్చాం' అని ఆయన అన్నారు. రెండుసార్లు అన్న తర్వాత మూడోసారి "మీకున్న ఇన్‌స్టిట్యూట్స్ మాకు లేవండి" అన్నాను. అర్థం కాలేదు సరిగ్గా చెప్పమన్నారు. మొదట్లో మీరు ఫెయిల్యూర్ కృష్ణుడు. ఆ తర్వాత సక్సెస్‌ఫుల్ కృష్ణుడయ్యారు. 'చెప్పండి ఇంట్రస్ట్‌గా ఉంది' అన్నారు. కె.వి.రెడ్డి, మాధవపెద్ది గోఖలే(ఆర్ట్ డైరెక్టర్), రచయిత సముద్రాల సీనియర్ దగ్గర నేర్చుకున్నారుగా సార్ అన్నాను. 'అయితే' అన్నారు. అవన్నీ ఇన్‌స్టిట్యూట్సే కదా! నిటారుగా ఉన్న కిరీటాన్ని తీసి గోపురం ఆకారంలో ఉన్న కిరీటాన్ని పెట్టారు. మీ బిహేవియర్ మార్చారు అన్నాను. అది విని, 'చాలా విషయాలు తెలుసున్నావే' అన్నారు. అవి తెలుసుకునేందుకే కదా మీరు ఇన్‌స్టిట్యూట్‌లో వేశారు' అన్నాను.

బోనస్ నటన

'ఇన్నాళ్ళు గ్యాప్ ఎందుకొచ్చిందని' చాలామంది అడుగుతుంటారు. 25 సంవత్సరాలు గ్యాప్ లేదని ఏడ్చాను. గ్యాప్ వచ్చినందుకు ఆనందపడ్డా. గ్యాప్‌లో ఏం చేశారంటే ఏముంది... టీవీ ముందు కూర్చునేవాడిని. నా సినిమాలను నేను చూసుకునేవాడిని. నన్ను వందసార్లు బూస్ట్ చేసి చూపించింది. ఎలక్ట్రానిక్ మీడియా ఎవరికి ఇబ్బంది అయిందో తెలియదు కానీ, నాకు మాత్రం పెద్ద ప్లస్. మామూలుగా నేను చేసినంత పనిచేస్తే ఇక పడుకోవాల్సిందే. రిటైర్ అయిపోతారు. ఇప్పుడు చేస్తున్నదంతా బోనస్సే.

నాలుగు సినిమాలు వెనకేశా...

ఆర్టిస్టులు రెండు రకాలున్నారు. ప్రేక్షకులకు నచ్చిన ఆర్టిస్టులు ఒకరైతే, టైమ్‌కి వచ్చి వెళ్ళిపోయే ఆర్టిస్టులు మరొకరు. టైంకి వచ్చి వెళ్ళిపోయే ఆర్టిస్టుకు ఏమన్నా భయం ఉండచ్చుకానీ ప్రేక్షకులకు నచ్చిన ఆర్టిస్టుకు ఆదరణ ఎప్పుడూ ఉంటూనే ఉంటుంది. ఏదో ఒకటి దొరికిందిలే చేద్దామనుకునే స్టేజ్ దాటిపోయింది. మంచి కథ కోసం వెతుకుతూ ఉంటాం. మనిషి నాలుగు రాళ్ళు వెనకాలేసుకోవాలంటారు. నేను నాలుగు సినిమాలు వెనకాలేశాను. కొత్త కథ దొరకకుండా చేసిందే చేస్తే ఏం బాగుంటుంది. ఏదో ఒకటి చేయచ్చునుకుంటారు కానీ ఇది కామెడీకి పనికిరాదు. ఫ్రెష్‌నెస్ ఉండాలి. రొటీన్‌గా చేస్తే మామూలుగా ఊయరు. చేయడానికి నాకే అసహ్యంగా ఉంటుంది. రోజూ కథలు వింటుంటాం. నా సినిమాలు పది పదిహేను చూసి ఒక కథ చెబుతారు. మొదలుపెట్టగానే అర్థమైపోతుంది. 'థ్యాంక్యూ వెరీ మచ్... వేరే రకంగా ట్రై చేద్దాం' అంటాను. 'సార్ మీకు ఇద్దరు పెళ్ళాలు' అని స్టోరీ మొదలెడతారు. దీన్ని పిండి రుబ్బి వడపోశాను. నా చిత్రాల తరహాలో చాలా వచ్చాయి సారీ బ్రదర్ అని చెప్పి పంపిస్తాం. మంచి కథ దొరికే వరకూ ఆగాలి. తప్పదూ... "ఆ నలుగురు" లాంటి మరో కథలో కలుద్దాం...ఓకే! ❒

చిన్నారి చిత్రకారులు

బి.దీప, 6వ తరగతి,
జ్యోతి బాలమందిర్, అశోక్‌నగర్,
హైదరాబాద్.



కె.సరోజిని, 6వ తరగతి,
జ్యోతి బాలమందిర్, అశోక్‌నగర్,
హైదరాబాద్.

షేక్ యాస్మిన్, 4వ తరగతి,
సూర్య విద్యానికేతన్, గిద్దలూరు,
ప్రకాశం.

దారి కనుక్కోండి చూద్దాం



మొత్తం సున్నాలు ఎన్నంటే...



ఏ రెండు ఒకేలా వున్నాయి?



ఆహా! మండూకం!!



హలో నేస్తాలూ... పైన దర్జాగా ఫోజు పెట్టింది ఎవరో చెప్పండి? ఆ... మండూకం. అదేనర్రా! కప్ప. మరి ఆ మండూకంమీద మీకు ఏం కనిపిస్తోంది! య్యస్. ఓచక్కటి ప్రకృతి దృశ్యం వుంది. విచిత్రం ఏంటంటే... ఆ సీనరీలో ఒక సరస్సు, అందులో బోలెడన్ని బెకబెకలు, ఇంకా ఓ తాబేలు, సీతాకోకచిలుక..కలువపూలు, గడ్డి మొక్కలు వున్నాయి. అయినా కప్ప బొమ్మలో రకరకాల బొమ్మలు చూస్తుంటే భలే తమాషాగా వుందికదూ. మరి అదే ఆర్టిస్టు అంకుల్ ప్రతిభ. మరి ఆయనను అభినందిద్దామా.

రంగులు వేసేద్దాం

13.11.05కు సరైన సమాధానాలు రాసినవారు

ఎస్. శృతి (8), సెంట్ గ్యాబ్రియల్ హైస్కూల్, షాలిమానగర్, కాజిపేట్. డి.హర్ష, (4), అద్దంకి, ప్రకాశం. వి.వరప్రసాద్ (6), ఎస్.కె.కరీంబాష, మైనంపాడు, ప్రకాశం. కావలి నళిని (7), శ్రీ వెంకటేశ్వర కాన్వెంట్, పెద్దగదిలి, విశాఖ. మహ్మద్ సల్మాన్ (8), జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, డి.డాకూ (3), సరస్వతి విద్యానికేతన్, మద్దూర్, వరంగల్. పి. రాజేష్ (9), జడ్‌పిపిస్కూల్, దుమ్ముగూడెం, ఖమ్మం. జి.నరేష్ (10); జడ్‌పిబిహెచ్‌ఎస్, యాదగిరిగుట్ట. కె.సైదులు (10), కె.నవిత (6), బీరోలు, జి.ప్రియాంక (7), వైరా, ఖమ్మం. కె.రాజీవ్ గాంధీ (10), రొంపిమళ్ల, ఖమ్మం. జి.పరశురాం (10), వేములపల్లి, వరంగల్. ఎం.మధు (9), జడ్‌పిఎస్, ఎస్ ధృవ కుమార్ (9), ఎర్రుపాలెం, ఖమ్మం.నేరెళ్ల సాయిప్రసన్న (7), పాపసాని సురేష్ బాబు (8), ముంద్రు మనోహర్ (7), జడ్‌పిహెచ్‌ఎస్, వేల్పూరు, గుంటూరు. బి.మహేష్ (8), జడ్‌పిహెచ్‌ఎస్, మొగళ్లూరు, ప్రకాశం. టి.వి.ఎల్.నాయక్, శ్రీ వాణి విద్యాలయం, జనగాం. యం.సంతోష్ నాయక్ (9), రాజానాయక్ తండ, నల్గొండ. ఎ.నందిని (6), ఎస్‌ఎంవి విద్యాలయం, గోపాల్‌పేట్, మహబూబ్‌నగర్. జి.వీరనారాయణమ్మ (10), గీతాంజలి విద్యానికేతన్ స్కూల్, రాయగూడెం, ఖమ్మం. కె.ప్రకాష్ (8), గౌతమి స్కూల్, కె.రాజు (9), జడ్‌పిహెచ్‌ఎస్. వి.నర్సింహ (7), బి.విష్ణు, వి.రాము (8), పి.శివ (8), వి.నర్సింహ, వి.ఆంజనేయులు (8), నాగర్‌కర్నూల్. కె.శ్రీతన్మయ (3), బ్రాడీపేట, గుంటూరు. గంధం రాజేశ్వరి (10), షేర్ మహ్మద్ పేట, కృష్ణా. ఎం.వి.ఎస్.ఎస్. బాలాజీ (6), పోలవరం, ప.గో. రాళ్లబండి సౌందర్య (8), విశ్వశాంతి హైస్కూల్, శ్రీరాంపూర్‌కాలనీ. బి.సుమాంజలి (4), శుభోదయ విద్యానికేతన్ హైస్కూల్, చేర్యాల్, వరంగల్.ఎ.సాహిత్య లోహిత (4), ఎ.శరత్‌చంద్ర (2), పాలకొల్లు. కూనిరెడ్డి కృష్ణారెడ్డి (10), వికాస్ రెసిడెన్షియల్ స్కూల్, గురజాల. కె.బాలప్ప (10), జడ్‌పిహెచ్‌ఎస్, ధన్వాడ, మహబూబ్‌నగర్. కె.మణిదీప్ (9), జిహెచ్ స్కూల్, టంగుటూరు, ప్రకాశం. సిహెచ్.శారమ్మ(10), ప్రత్తిపాడు, గుంటూరు. భూక్యా శివకృష్ణ (10), సీతారాంపురం, మైలవరం. పి.సాయిమురళీకృష్ణ (10), జడ్‌పిహెచ్‌స్కూల్, వేల్పూరు. కె.టి.రామ్ (10), ఎపిటిడబ్ల్యుఆర్ స్కూల్, బాలనగర్, మహబూబ్‌నగర్. కె.ఆర్.అంజు (8), కె.రవి నాయక్ (8), ఎపిఆర్‌ఎస్ స్కూల్, బాలనగర్. అళ్ల రవీంద్ర, శ్రీ సరస్వతి విద్యాలయం, మైనంపాడు, ప్రకాశం. వై.వి.తరుణ్ (5), వై.వి. సురేంద్ర (3), కొమెరపూడి. చిలకలపూడి హారిక (4), శ్రీ తేలప్రోలు రాజా ఇంగ్లీషు మీడియం హైస్కూలు, విజయవాడ. సిహెచ్ చంద్రిక (5), భాష్యం పబ్లిక్ స్కూల్, సత్యనారాయణపురం, విజయవాడ. ఎం.రసజ్ఞ (8), ఎస్‌ఎస్‌సిఆర్‌పి స్కూల్, చిలకలూరిపేట, గుంటూరు. కామిశెట్టి మణి భరత్ (6), రివర్‌సైడ్ స్కూల్, మోరి, తూ.గో. డి.సుమశ్రీ (5), లిటిల్ స్టార్ కాన్వెంట్, అవనిగడ్డ, కృష్ణా. గానుగపల్లి అరవింద్ (8), జడ్‌పిహెచ్‌ఎస్, ఉయ్యూరు. వి.సుమంత్, కె.అనిల్ (6), నెహ్రూ కాన్వెంట్, అద్దంకి. కె.రమేష్ (9), బిసిబాలుర హాస్టల్, పల్లెర్లమూడి. జి.అరుణ్ వికాస్ (5), ఎన్‌కెవి స్కూల్. బి.మహేష్ (8), జడ్‌పిహెచ్ స్కూల్, మొగళ్లూరు, ప్రకాశం. ఎ.నాగభూషణ (8), ఎ.లక్ష్మి (8), ఎ.వెంకటేశ్వర్లు, దావులూరు. జి.పరిమళ (7), నక్కల గుట్ట, హన్మకొండ. ఎన్.శ్రావణ్ , విష్ణుకుండిన నగర్, వినుకొండ. ఎ.మనోజ (8), శ్రీ సరస్వతి విద్యాలయం, దమ్మాయిగూడెం. డి.వసంత్ కుమార్ (8), గుడివాడ, విజయనగరం. కె.రవి కౌషిక్ (5), సెయింట్ ఆన్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్, చీరాల. పి.లోకేష్ (6), హోలీ ఫెయిత్ , అద్దంకి. పొత్తూరి నీహారిక (9), భాష్యం పబ్లిక్ స్కూల్, సంతోష్‌నగర్. పొత్తూరి ప్రణీత (4), డిఫెన్స్ ల్యాబ్ స్కూల్, కాంచన్‌బాగ్. సిహెచ్. అర్జున్‌రావు (9), బిసి హాస్టల్, పల్లెర్లమూడి.

వీరి వీరి గుమ్మడిపండు
వీరి పేరేమి?



హలో! ఈ వారం వీరి వీరి గుమ్మడిపండులో వచ్చినదెవరో చెప్పకోండి చూద్దాం. చెప్పలేరా! పోనీ ఓ హింట్ ఇవ్వమంటారా! ఈయన కారల్‌మార్క్స్ స్నేహితుడు. ఆయనతో కలిసి 'కమ్యూనిస్టు మానిఫెస్టో' వంటి గొప్ప పుస్తకాలు రాశారు. ఇప్పడు తెల్సిపోయినట్టుందే. అయితే వెంటనే కార్డుమీద సమాధానం రాసి పోస్ట్ చెయ్యండి. మా చిరునామా:

వీరి వీరి గుమ్మడి పండు, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాద్.

20.11.05 సమాధానం:
ఇందిరాగాంధీ

హెచ్. రమేష్ బాబు

మనం జీవిస్తున్న ఈ సమాజంలో కొందరు భావుకతతో ఆలోచించేవారుంటారు. వారి అందమైన ఆలోచనలను రచనలుగా అందిస్తారు కాబట్టి వారిని రచయితలు, కవులు అంటాం కదా... వారిని పోషించుకోవాల్సిన, ప్రోత్సహించాల్సిన బాధ్యత మనదేమరి. వెనుకటి కాలంలో సాహిత్య, కళారంగాల్లో నిష్ణాతులైన వారికి రాజుల, సంస్థానాలలో సముచిత గౌరవం, పదవులు, బిరుదులు, బహుమానాలు దక్కేవి. "అహో ఆంధ్రభోజా శ్రీకృష్ణదేవరాయ" అనే పాట విన్నారుకదా...ఆయన ఆస్థానంలో అల్లసాని పెద్దన్న, నంది తిమ్మన, తెనాలి రామకృష్ణ తదితర అష్ట దిగ్గజాలనే ఎనమండుగురు పండితులుండేవారు. ఆయన పండితుల పాదాలకు గండపెండేరాలు తొడిగి సత్కరించేవారు. మరిప్పుడో...

మన జాతీయ నోబెల్

జ్ఞానపీఠ్ అవార్డు

ఆధునిక యుగంలో ప్రపంచమంతటా ప్రజాస్వామ్య విధానం అమలులోకి వచ్చిన తరువాత రచయితలను, కవులను, కళాకారులను వారి కళలను ప్రోత్సహించేందుకు సాహిత్య అకాడమీలు, సంగీత నాటక అకాడమీలు, తెలుగు యూనివర్సిటీ వంటి వాటిని నెలకొల్పారు. మరోవైపు ప్రపంచ దేశాల్లో వివిధ రంగాల్లో మేథావుల కృషికి గుర్తింపుగా 1901లో "నోబుల్ అవార్డు"ను నెలకొల్పారు. సాహిత్య రంగంలో చేసిన కృషికి గుర్తింపుగా 1913లో మన విశ్వకవి రవీంద్రునికి, ఆ తరువాత ఆర్థిక రంగంలో అమర్త్యసేన్‌లకు ఈ అవార్డులు వచ్చాయి. ఇదే కోవలో భారతదేశ సాహిత్యవేత్తల అత్యుత్తమ కృషిని గుర్తించేందుకు జ్ఞానపీఠ్ అవార్డును ప్రవేశపెట్టారు. "భారతీయ జ్ఞానపీఠ్" సంస్థ ఈ అవార్డును యేటా ప్రకటిస్తున్నది. జ్ఞానపీఠ్ అవార్డును టైమ్స్ ఆఫ్ ఇండియా సంస్థ వారు సమర్పిస్తారు. గత నెల 19న సుప్రసిద్ధ తమిళ రచయిత డి జయకాంతన్‌కు 2002 సంవత్సరపు జ్ఞానపీఠ్‌ను ప్రకటించారు. 1965 నుండి ప్రారంభమైన ఈ జ్ఞానపీఠ్ అవార్డుల బహుకరణలో ఇప్పటి వరకు 41 మందికి లభించింది.

జ్ఞానపీఠాన్ని ఏర్పరించిన మహాతల్లి!

ఈ అవార్డును నెలకొల్పింది ఒక మహిళ అనే విషయం చాలామందికి తెలీకపోవచ్చు. ఆమె పేరు రమాజైన్. 1917లో జన్మించిన రమాజైన్ మేథావులు, రచయితలు, కళాకారుల సహచర్యంలో ఉన్నతాదర్శాలను జీర్ణించుకున్న ఆదర్శ వనిత. వ్యాపారరంగానికి చెందిన శాంతి ప్రసాద్‌జైన్‌తో వివాహం జరగడంతో ఆమె జీవితం మలుపు తిరిగింది. భర్త సహకారంతో రమాజైన 1944 ఫిబ్రవరి 18న కాశీలో "భారతీయ జ్ఞానపీఠ్ సంస్థ"ను ఏర్పరిచారు. అప్పటినుండి 1975 దాకా అధ్యక్షురాలిగా ఈ సంస్థ కార్యకలాపాలను కొలకతా నుండి నిర్వహించారు. 1961 మే 22న సంస్థ స్థాపకుల జయంతుత్సవాల సందర్భంగా ఏటా ఒక సాహితీవేత్తకు జ్ఞానపీఠ్ అవార్డును ఇచ్చేందుకు నిర్ణయించారు. ఇది 1963లో కార్యరూపం దాల్చింది. 1965 నుండి జ్ఞానపీఠ్ అవార్డును ఇవ్వడం ప్రారంభించారు.

జ్ఞానపీఠ్ అవార్డు కథాకమామిషు

తొలి జ్ఞానపీఠం 1965లో మలయాళీ రచయిత శంకర్ కురూప్‌కు దక్కింది. 1965 డిసెంబర్ 26న సమావేశమైన కమిటి ఏకగ్రీవంగా "ఒటక్కుషల్(వేణువు)" కావ్యానికి గాను శంకర్‌కురూప్‌ను ఎంపిక చేశారు. మొదట ఈ అవార్డు కింద ఇచ్చే నగదు లక్ష నుండి 1981లో లక్షన్నరకు పెంచారు. ప్రస్తుతం ఈ నగదు అయిదు లక్షలుకాగా ప్రశంసాపత్రం, వాగ్దేవి ప్రతిమను కూడా అవార్డు గ్రహీతకు అందజేస్తున్నా మొదటి అవార్డు అప్పటి యు.పి.

ఏ భాషకు ఎన్ని...

కన్నడకు ఏడు సార్లు, హిందీకి ఆరు సార్లు, బెంగాలీకి ఐదు సార్లు, మలయాళీకి నాలుగు సార్లు, ఉర్దూ, గుజరాతీ, ఒరియాలకు మూడేసి సార్లు, తెలుగు, మరాఠీ, తమిళ, అస్సామీ, పంజాబీలకు రెండేసిసార్లు ఈ జ్ఞానపీఠ్ అవార్డు ఇచ్చారు. సంస్కృత, సింధీ, కశ్మీరీ భాషలకు ఇంకా రానేలేదు. మరికొన్ని.భాషలకు రాకపోవడం చర్చలకు దారితీసింది



ఈ ఏడాది జ్ఞానపీఠ్, అవార్డు పొందిన జయకాంతన్

గవర్నర్‌గా ఉన్న మన తెలుగువాడు బెజవాడ గోపాలరెడ్డి చేతుల మీదుగా ప్రదానమైంది. నగదు అవార్డుకు కేంద్ర ప్రభుత్వం ఆదాయపన్ను నుండి మినహాయింపు నిచ్చింది.

జ్ఞానపీఠ్ అవార్డు కు ఎంపిక చేసిన రచనల కాలాన్ని ఇప్పటి వరకు సుమారు ఇరవైసార్లు మార్చారు. ప్రస్తుతం అవార్డు ఇచ్చే సంవత్సరానికి ముందు పది సంవత్సరాల కాలంలో వెలువడిన రచనలను పరిశీలనకు తీసుకుంటున్నారు. ఈ అవార్డుకు సీనియర్ రచయితలు మాత్రమే ఎంపికవుతుండటంతో సమకాలిన రచయితలను కూడా పరిశీలనకు తీసుకురావాలని రచనల ముద్రణ కాలాన్ని మార్చుతూ వచ్చారు. అందుకు గాను అవార్డు ఇచ్చే సంవత్సరానికి కేవలం ఐదు సంవత్సరాలకాలం ముందు వచ్చిన రచనలను పరిశీలించారు. కానీ అవార్డు కోసం ఏర్పరచుకొన్న ప్రమాణాలకు ధీటుగా ఉండే రచనలేవీ రాలేదు. 1978లో హిందీ కవి అజ్ఞేయ "కిత్న నావోంమె కిత్నీ బార్" కావ్యంతో బాటు ఆయన ఇతర రచనలను కూడా పరిగణనలోనికి తీసుకున్నారు. 1974 నుండి రచనల గడువును మళ్లీ 10 సంవత్సరాలకు పెంచారు. కాల పరిమితి పెంచడం వలన మంచి రచనను, ఉత్తమ సాహిత్యవేత్తను ఎంపిక చేసే వీలుంటుంది. కాగా ఏదైనా ఒక భాషలో అవార్డు ప్రదానం చేసిన తరువాత తిరిగి ఆ భాషకు మూడేళ్ళ వరకు పరిశీలనార్హత ఉండదు. దీంతో ప్రాంతీయ భాషల రచయితలకు అన్యాయం కలుగుతోంది. ఎందుకంటే ప్రాంతీయ భాషల్లో ఎక్కువ రచనలు వెలువడుతుంటాయి. దీనివల్ల కొన్నిసార్లు ఈ అవార్డు వివాదాలకు చర్చలకు కూడా తెరలేపుతోంది.

అవార్డులు-అపార్థాలు

1981లో అమృతాప్రీతమ్‌ని ఎంపిక చేసినప్పుడు పంజాబ్‌లో తీవ్రవాదం తీవ్రస్థాయిలో ఉంది. 1979లో బీరేంద్రకుమార్ భట్టాచార్యను ప్రకటించినపుడు అస్సాంలో విదేశీయుల సమస్యపై ఆందోళనలు జరుగుతున్నాయి. అంతెందుకు 2003లో 2001 సంవత్సరానికి గాను ఎంపికైన కేశవలాల్ షా తనకు 1982లో అవార్డు రావలసివుందని, అర్హతలేకపోయినా మహాదేవివర్మకు ఇచ్చారని అన్నారు. మరోవైపు గుజరాత్ అల్లర్లపై ఒక కవిత కూడా రాయని కేశవలాల్‌కు జ్ఞానపీఠ్ ఇవ్వడం హాస్యాస్పదం అని కొందరు బహిరంగంగానే విమర్శించారు. మన తెలుగు వారిలో శ్రీశ్రీ, ఆరుద్ర, శేషేంద్రలకు రావలసిందనే అభిప్రాయాలు ఉండనే ఉన్నాయి. పోతే ఈ అవార్డును ఇప్పటిదాకా 3 సార్లు ఇద్దరేసి సాహితీవేత్తలకు సంయుక్తంగా ప్రకటించారు. 1967లో కెవిపుట్టప్ప (కన్నడ) ఉమాశంకర్‌జోషి (గుజరాత్)లకు, 1973లో డి.ఆర్. భింద్రే (కన్నడ), గోపీనాథ్‌మహంతి (ఒరియా)లకు, 1999లో నిర్మల్ వర్మ (హిందీ), గురుదయాళ్ సింగ్ (పంజాబి)లకు ఇచ్చారు.



మొదటి జ్ఞానపీఠ్ అవార్డు పొందిన
శంకర్ కురూప్

అవార్డుకి ఎంపిక ఎలా ?

జ్ఞానపీఠ్ అవార్డుకు అర్హమైన రచనను ఎంపిక చేయడమనేది సాగరమథనమే అవుతుంది. ఇంత పెద్ద దేశంలోని వేలాది మంది ప్రసిద్ధ రచయితల్లో ఒకరిని గుర్తించి చూపడం గొప్ప సాహసమే. ఇందుకు గాను సంస్థలు, సాహితీ వేత్తలు, ప్రచురణ కర్తలు పత్రికా సంపాదకులు, విమర్శకుల వంటి వారిని ఆయా ప్రాంతీయ భాషల్లో వచ్చిన ఉత్తమ గ్రంధాలను, సాహితీవేత్తలను సిఫారసు చేయాల్సిందిగా జ్ఞాన్‌పీఠ్ సంఘం కోరుతుంది. రెండు వేలకు పైగా లేఖలు రాసి నామినేషన్లు న్యాయ నిర్ణేతల కమిటీకి పంపగా వారు వడపోత కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. కొన్ని సందర్భాలలో సాహిత్య అకాడమీలు కూడా రచయితను సూచించవచ్చు. ఒక్కోసారి నిర్ణాయక సభ్యులకే ఏదైనా ఉత్తమ రచన ఉందని తెలిస్తే కమిటీ స్వయంగా వివరాలను సేకరిస్తుంది. అంతిమ నిర్ణయంలో సభ్యులంతా ఏకాభిప్రాయానికి రాలేనిపక్షంలో సాహిత్య రంగంలో తలపండిన రచయితల అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుని నిష్పక్షపాతంగా వ్యవహరిస్తారు. అయితే ప్రాంతీయ భాషలకు వేర్వేరు కమిటీలను ఏర్పాటు చేసినపుడు రాష్ట్రాల్లోని సాహిత్య అకాడమిలు తమకు నచ్చని వారికి ప్రతిపాదన వస్తే వ్యతిరేకంగా నివేదికలివ్వవచ్చు. ఏదిఏమైనా రచయిత ఉత్తమ గ్రంథాన్ని అంచనా వేయడంతో బాటు వారి సాహిత్య జీవిత అనుభవాన్ని కూడా వరిగణనలోనికి తీసుకుంటారు. అందువల్ల జ్ఞానపీఠ్ అందుకున్న రచయితలందరూ 55 ఏళ్ళ వయసు పైబడినవారే అయిఉంటారు. ఎంపిక కమిటీల్లో ఇప్పటి వరకు మన తెలుగుభాష నుండి బెజవాడ గోపాల్‌రెడ్డి,

విశ్వనాథ సత్యనారాయణ



కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ 1970లో "రామాయణ కల్పవృక్షం" కు జ్ఞానపీఠ్ అవార్డు అందుకున్నారు. వీరు 1895 అక్టోబర్ 6న కృష్ణాజిల్లా నందమూరులో పండిత కుటుంబంలో పుట్టారు. దమయంతీ స్వయంవరం, చెలియలికట్ట, వీరమల్లుడు, ముంబాయి, జేబుదొంగలు, ధర్మ చక్రము, కుణాలుని శాపము, కడిమి చెట్టు విహారుడు, స్నేహఫలం వంటి నవలలు, వేదహరిశ్చంద్ర. నర్తనశాల, వేనరాజు, త్రిశూలం వంటి నాటకాలు రాశారు. 1933లో రాసిన "వేయిపడగలు" నవల ఒక మైలురాయి వంటి రచన.

పి.వి.నరసింహారావు, డా॥ సి. నారాయణ రెడ్డిల సభ్యులుగా ఉన్నారు.

అవార్డు దేవి "వాగ్దేవి"

అవార్డు గ్రహీతకు ఇచ్చే జ్ఞాపిక వాగ్దేవి ప్రతిమకున్న విశిష్టతను కూడా మనం చెప్పుకోవాలి. ఒకనాడు భోజరాజు తన రాజధాని ధారానగరంలోని సరస్వతీ మందిరంలో స్థాపించబడి, ప్రస్తుతం బ్రిటిష్ మ్యూజియంలో ఉన్న సరస్వతీ ప్రతిమకు నమూనాగా



కంచుతో తయారు చేస్తారు. ఒకటిన్నర అడుగుల ఎత్తుగల ఈ కాంస్య విగ్రహాన్ని భారతీయ తాత్వికత, ఐక్యత సమన్వయ రూపంలా చెప్పుకోవచ్చు. శిరస్సు వెనక జైనస్థూపం వంటి గుండ్రని తోరణం సాంచి స్థూపాన్ని పోలి వుంటుంది. నాల్గు చేతుల్లోకి కమండలం, తాళపత్ర గ్రంథాలు, కరే, కుల, కరులం, జపమాల భారతీయ సాంస్కృతిక సమృద్ధికి చిహ్నాలుగా చెబుతారు.

జ్ఞానపీఠ్ దేశంలో సాహిత్యవేత్తకు లభించే సర్వోత్కృష్ట పురస్కారం. ఆ రచయిత సాహిత్య సేవకు పొందే సమున్నత గౌరవం. సాహితీకారుని ప్రతిభాపాటవాలకు ఇదే చివరి గుర్తింపనీ చెప్పలేం. కానీ ఇలాంటి అవార్డు వల్ల ఆ రచయితను ప్రోత్సహించి సమాజాన్ని ప్రభావితం చేసే మరిన్ని రచనలు వచ్చేలా ప్రేరేపించడమే అవుతుంది. ❐

ఈ ఏడాది జ్ఞానపీఠాన్ని అధిరోహించిన కవి

తమిళ సాహిత్య రంగాన యాభై ఏళ్లుగా విశిష్ట రచనలు చేసిన అభ్యుదయ రచయిత డి. జయకాంతన్. కడలూరులో 1934లో పుట్టిన ఆయన పెద్దగా చదువుకోలేదు. కానీ, దేశదిమ్మరిగా ప్రపంచాన్ని, మనుషులను చదివి వాస్తవికమైన రచనలు చేశారు. సగటు మనుషుల జీవితాల్లోని ఆరాచకత్వాన్ని ఆవిష్కరించారు. సుమారు 70 నవలలు , 250 దాకా కథలు, వ్యాస సంపుటాలు రాశారాయన. తన రచనలను తానే సినిమాలుగా తీశారు. "సినిమా రంగాయిల్ సిలమని తరగల్" నవలను అదే పేరుతో లక్ష్మీ నాయకిగా, భీంసింగ్ దర్శకత్వంలో సినిమా తీశారు. లక్ష్మికి జాతీయ ఉత్తమనటి, ఉత్తమ ప్రాంతీయ చిత్రం అవార్డులు పొందాయి. ఇదే నవల తెలుగులో "కొన్ని సమయాల్లో కొందరు మనుషులు"గా అనువాదమైంది కూడా. ఈయన ఈ అవార్డు అందుకున్న రెండవ తమిళనాడు కాగా, మొదట 1975లో అఖిలాండన్‌కు వచ్చింది. జయకాంతన్ చేసిన చాలా రచనలు ఇతర భారతీయ, విదేశీ భాషల్లోకి అనువదితమయ్యాయి. ఆయన ఆత్మకథ రెండు భాగాలుగా విడుదలైంది.

జాతీయ నోబుల్ ఈ "జ్ఞానపీఠ్"

అత్యున్నతమైన సాహిత్య పురస్కారం "జ్ఞానపీఠ అవార్డు" పొందిన ఇద్దరే ఇద్దరు తెలుగువారిలో విశ్వనాథ సత్యనారాయణగారి తరువాత డా॥ సి నారాయణరెడ్డిగారే. సినారే కరీంనగర్ జిల్లా హనుమాజిపేటలో 1931 జూలై 29న పుట్టారు. నాగార్జున సాగరం, విశ్వనాథనాయకుడు, కర్పూర వసంతరాయలు, రుతుచక్రం, మధ్య తరగతి మానవుడు, మంటలు మానవుడు, ఉదయం నా హృదయం, కవిత నా చిరునామా, రెక్కలు, ప్రపంచపదులు, నడక నా తల్లి, మృత్యువు నుంచి... తదితర కావ్యాలు, నవ్వని పువ్వు, అజంతా సుందరి, వెన్నెలవాడ వంటి గేయనాటికలు, గజళ్లు, సినీగేయాలు, విమర్శనాగ్రంథాలు రచించారు. అనేక అనువాదాలు చేశారు. 1988లో పద్నాలుగు సంవత్సరాల కాలపరిమితిలో వచ్చిన భారతీయ సాహిత్యంలోకెల్లా ఉత్తమోత్తమమైన కావ్యంగా సినారెగారి "విశ్వంభర" ఎన్నికయింది. విశేషమేమంటే ఆ 14ఏళ్ళూ పద్నాలుగు కావ్యాలు ప్రచురించిన కవి ఆయన. అటువంటి అపురూపమైన పురస్కారం జ్ఞానపీఠాన్ని అధిరోహించిన డా॥ సినారెతో ప్రజాశక్తి ప్రతినిధి మాటామంతీ...

ప్ర. జ్ఞానపీఠ్ అవార్డు పొందిననాటి మీ అనుభూతి మరొక్కసారి మా పాఠకులతో పంచుకోండి.

సినారె : జ్ఞానపీఠ్ పురస్కారం భారతదేశంలోని అన్నిభాషలకు సంబంధించిన అగ్రస్థాయి పురస్కారం. మరో రకంగా చెబితే ఇది మన జాతీయ నోబుల్ పురస్కారం అనవచ్చు. ఈ పురస్కారం పొందాలని ప్రతీ రచయితా అనుకోవడం, ఆశించడం సహజం. కొందరు పైకి చెబుతారు. కొందరు చెప్పరు.

నాకు జ్ఞానపీఠ పురస్కారానికి అర్హమైన కావ్యం రాయాలని అప్పట్లో ఒక సంకల్పమేర్పడింది. దాని పర్యవసానం "విశ్వంభర" కావ్యం. విశ్వంభర మానవుని ఇతిహాసం. ఈ కావ్యంలో మానవుడి వివిధ దశలకు సంబంధించిన చారిత్రక వివరాలు ఇత్యాదులేవీ ఉండవు. మానవుల ఆదిమదశ నుంచి ఆధునికదశ వరకు పురోగమన విధానం ఈ కావ్యంలో ప్రతీకాత్మకంగా చిత్రింపబడింది. ప్రధానంగా మానవ వికాసదశలైన కళాత్మక, వైజ్ఞానిక, ఆధ్యాత్మిక దశలను కవితాత్మకంగా ఉల్లేఖించాను. ఏ భాషలోకి అనువదించినా ఇది తరిగిపోని కవిత్వమూల్యాలను పొదువుకున్నదని నా విశ్వాసం. అయితే నాకు ఈ పురస్కారం వచ్చినపుడు న్యాయనిర్ణేతలు ఏర్పరచుకున్న కొలమానాలు అప్పటికి గత పది, పద్నాలుగు సంవత్సరాలుగా ఒక రచయిత ప్రచురించిన పుస్తకాలు. వాటిలో అగ్రేసరమైన గ్రంథం ఈ "విశ్వంభర".

ప్ర. అవార్డుల ఎంపికలో వివక్ష పాటించే అవకాశమేమన్నా ఉందా? మన తెలుగు రచయితల్లో రాదగిన ఇంకా కొంతమందికి రాలేదని అంటున్నారు. మీరేమంటారు?

సినారె : జ్ఞానపీఠ్ అవార్డు అనేది ఆశించినంత మాత్రానే రాదు. ఆషామాషీగా ఇవ్వరు. నాకు తెలిసినంతవరకు భారతీయ భాషా ప్రాంతాలన్నింటిలోనూ ప్రాథమిక స్థాయిలో ఒక నిర్ణాయక కమిటీ ఉంటుంది. ఈ సభ్యులు ఆ భాషలో వచ్చే పుస్తకాలు, విశ్వవిద్యాలయాలు ప్రచురించినవి, ప్రముఖ కవులు, రచయితలు రాసినవి ఇలా అన్నింటినీ పరిశీలించి తాము ఉత్తమోత్తమనుకున్న మూడుపుస్తకాలను కేంద్ర సంఘానికి సమర్పిస్తారు. ఈ రకంగా అన్ని భారతీయ భాషల నిర్ణాయక సంఘాలు పంపే సిఫారసులన్నంటినీ ఉన్నతస్థాయి కమిటీ పరిశీలించి అంతిమనిర్ణయం చేస్తుంది. ఇక్కడ ఒక అంశం స్పష్టంచేయాలి. ఒక రచయిత ఏ పాతికేళ్ల క్రితమో ఒక మహాగ్రంథం రచించి ఉండవచ్చు. అది ఈ కమిటీ పరిశీలనలోకి రాదు. ఇప్పుడూ రచయిత ఏం రాశారనేదే పరిశీలిస్తారు. అయితే ఒకరిద్దరు రచయితలకు వారు లోగడ చేసిన రచనల విలువను బట్టి ఈ అవార్డుకు ఎంపిక జరిగింది కానీ ఇప్పుడా పద్ధతి ఉన్నట్లులేదు.

ఆరోగ్యం

విటమిన్ల కథ



డాక్టర్ నాగినేని భాస్కరరావు

మాంసాహారంలోనే దొరికే విటమిన్ బి12



బి12 విటమిన్ కోసం మనిషి పూర్తిగా తాను తినే ఆహారంపైనే ఆధారపడ్డాడు. ఎందుకంటే పెద్ద ప్రేవుల్లోని బ్యాక్టీరియా విటమిన్ బి12 ను తయారు చేసినా అది శోషింపబడదు. నీటిలో కరిగే విటమిన్ బి12 ను సయనోకోబాలమిన్ అని కూడా అంటారు. ప్రతి జీవకణంలోని డిఎన్ఎ తయారీలో విటమిన్ బి12 ముఖ్య పాత్రను వహిస్తుంది. నాడీ మండలం సమగ్రతను నిర్వహించడంలో, రక్త కణాల అభివృద్ధికి ఇది ముఖ్యంగా అవసరం. అంతేగాక ఇది ఫోలిక్ యాసిడ్‌ను జీవ సంబంధ క్రియాశీలియైన ఫోలినిక్ యాసిడ్‌గా మార్చుటకు సహాయపడుతుంది.

విటమిన్ బి12 సహా ఎంజైముల క్రియాశీల రూపాలు రెండు. అవి 5-డీ ఆక్సీ ఎడినోసిల్ కోబాలమిన్ (కణాల్లో ఉండే అధిక భాగం), మిథైల్ కోబాలమిన్ (ప్లాస్మాలో ఎక్కువగా ఉండేది, రవాణా రూపం). ఇవి రెండూ మానవుల ధాతువుల్లో ఉంటాయి. రెండూ కూడా వెలుతురులో నిలకడగా ఉండలేవు. వ్యాపారపరంగా నిలకడ ఉన్న విటమిన్ బి12 రూపాలు సయనో కోబాలమిన్, హైడ్రోక్సీ కోబాలబిన్. హైడ్రాక్సీ కోబాలమిన్ ప్లాస్మా ద్రవంతో గట్టి బంధం వేసుకుంటుంది. అలాగే మూడు రెట్లు అధికంగా శరీరంలో నిలుపబడుతుంది. కనుక దీనినే చికిత్సకు వాడుతారు. విటమిన్ బి12 సహా ఎంజైముగా అనేక జీవ రసాయనిక చర్యలలో పాత్ర వహిస్తుంది.

జీర్ణాశయంలోనూ, చిన్న ప్రేవుల్లోనూ విటమిన్ బి12 శోషింపబడుతుంది. విటమిన్ బి12 కు ప్రేవులకు, కాలేయానికి మధ్య రక్త ప్రసరణం ఉన్నందువల్ల పిత్తాశయంలో విసర్జించబడిన విటమిన్ బి12 మొత్తం తిరిగి శోషింపబడుతుంది.

పెద్దలకు రోజువారీ ఒకటి నుంచి రెండు మిల్లీగ్రాములు అవసరం. సాధారణంగా సగటు రోజువారీ ఆహారంలో 5 నుంచి 30 మి.గ్రా. విటమిన్ బి12 ఉంటుంది. సీరమ్ విటమిన్ బి12 ముఖ్యంగా ట్రాన్స్ కోబాలమిన్ - టిసి (70-90 శాతం)తో బంధం వేసుకున్నా, టిసి 3 తో కొంత తక్కువగా బంధం వేసుకున్నా విటమిన్ బి12 ఎంటిరో సైటుల నుంచి ఎముక మజ్జకు గ్లైకోప్రొటీన్ అయిన ట్రాన్స్‌కోబాలమిన్ టిసి 2 ద్వారా రవాణా అవుతుంది.

విటమిన్ బి12 లోపం వల్ల డిఎన్ఎ ఉత్పత్తి దెబ్బతింటుంది. దీనివల్ల జీర్ణకోశ మండలం, ఎముక మజ్జ ప్రభావితమవుతుంది. మరో విధానం ద్వారా నాడీ మండల వ్యవస్థ దెబ్బ తింటుంది. మెగాలోబ్లాస్టిక్ రక్తహీనత వస్తుంది.

కేవలం మాంసాహారంలోనే విటమిన్ బి12 లభిస్తుంది. మాంసం, కాలేయం, గుడ్లు, పాల ఉత్పత్తులు, ఈస్టు - విటమిన్ బి12 ను అధికంగా కలిగి ఉంటాయి. వృక్ష సంబంధ ఆహారంలో విటమిన్ బి12 ఉండదు. కనుక మాంసాహారం, పాల ఉత్పత్తులు తీసుకోని శాకాహారుల్లో విటమిన్ బి12 లోపం ఉంటుంది. విటమిన్ బి12 లభించే ఆహారాన్ని వండేటప్పుడు నిలకడగా ఉంటుంది. కాని క్షారమాధ్యమంలో అది నశిస్తుంది. ❐

పందెం

ఇద్దరు సోమరిపోతులు మాట్లాడుకుంటున్నారు.

"ఇవాళ ఏం చేద్దాం"? అన్నాడొకడు

" ఈ రూపాయి నాణాన్ని పైకి విసురుదాం, బొమ్మ పడితే సినిమాకెళ్దాం. బొరుసు పడితే నిద్రపోదాం. నాణెం పైకి వెళ్ళి పోతే ఆఫీసుకెళదాం" అన్నాడు రెండోవాడు.

- పెండెం జగదీశ్వర్

కథ

యర్నాగుల సుధాకర రావు

ఓ "నీ మొగుడు కాయకష్టం చేసి బలిసాడే తప్పు... ఆడికి అన్నీ తక్కువే. ఆడితో నీవు పిల్లలను కనలేవు. ఒకవేళ కన్నా పురిట్లోనే సస్తారు. నీ ఒళ్లు గుల్లవుద్ది. నీ రెక్కలు కష్టం నీకురాకుండా పోద్ది. నీవు తిండికి వాసిపోతావు" వంకరగా నవ్వుతూ చెప్పాడు ఊరి భూస్వామి తవిటిరాజు.

"అవేం మాటలు. నా తల రాత. ఇద్దరు బిడ్డలు పురిట్లో పోనారు. అళ్లని ఏదో గాలి కదుపులోనే పీల్చేసింది. తాయెత్తులు కట్టుకుంటే పుట్టేవారేమో... ఆటికి అదేదో పూజలు చేయాలంట. డబ్బు చేతికందలేదు. కనీసం రెండో కాన్పు అయినా దక్కిపోను" కంచాలు తోముతూ కళ్లనీళ్లు తిప్పుకుంటూ బదులిచ్చింది రజని.

"సేసే...దయ్యాలు కాదే. నీ మొగుడిలో ఆ సత్తువ తక్కువే. మీ అమ్మగారు కూతురు దగ్గిర కెళ్లుద్ది. రెండు నెలలక్కడే ఉంటుంది. నాతో జతకట్టు...ఈ మూడో కానుపు నిలబడకపోతే ఒట్టు"

అదిరిపడి చూసింది రజని.

అదే సమయంలో ఆమె భర్త మల్లేశం అక్కడికొచ్చాడు. భూస్వామి మాటలను విన్నాడు. పిడికిళ్లు బిగుసుకున్నాయి. కోపంతో ఊగిపోయాడు. భార్య ఏం చెబుతుందో విందామని చెవులు రిక్కించాడు.

"నీ మొగుణ్ని పట్నం పంపేస్తాను. ఈ రాత్రికి వచ్చేయ్. నీకు నేను ఏటో తెలుసుద్ది" అని దగ్గరగా రాసాగాడు తవిటిరాజు.

"వద్దు నాకు ఆరోగ్యం బాగాలేదు. నేనే సరైన సమయం సెప్తాను. మీ లాంటోళ్లు పిలిస్తే కాదంటానా?" వెనక్కు తగ్గి చేతులు కడుక్కుని ఇంటిముఖం పట్టింది.

మల్లేశుకు చెమటలు పట్టాయి. వాళ్లకి కనపడకుండా అక్కణ్నుంచి వెళ్లిపోయాడు. ఆ భూస్వామిగాడితో దాని అక్రమ సంబంధం ప్రారంభంలోనే తను తెలుసుకోగలిగాడు. అది ఆడిని మరిగిందంటే... ఇక తలెత్తుకోలేం. దీన్ని అర్ధరాత్రి వేళ సంపేసి, నేను పారిపోవాలి. మల్లేశు దృఢ నిశ్చయానికొచ్చేశాడు.

రాత్రి భోజనాలయ్యాయి. రజని ఊళ్లో కోమటి కొట్టుకెళ్లింది. రెండు సంచులు తీసుకొచ్చింది.

ముభావంగా ఉన్న భర్తను చూసి "మావ... ఈ గోనె సంచులెందుకుతెచ్చావని అడగవేం?" అని అడిగి పక్కన కూర్చుంది.

కసిగా చూస్తూ లోపల కుములుతూ "చెప్పు" అని తలతిప్పుకున్నాడు.

"ఈ రాత్రే మనం ఈ ఊరొదిలిపోదాం. ఆ తవిటి రాజు నా మనసు కష్టపెట్టాడు. ఆడా... బాగా ఉన్నోడు. మనం పేదోల్లం. ఆడితో పోరాడి గెలవలేం. ఈ బతుకు పట్నంలోనూ బతకొచ్చు. నా చిన్నాన్న పెద్దాసుపత్రిలో శవాల కొట్టు దగ్గర తోటీగా పనిచేస్తున్నాడు. ఆడిని పట్టుకుని ఏదో సిన్న టీ దుఖానం పెట్టుకుందాం"

ఆమె నిర్ణయం విని అదిరిపడ్డాడు మల్లేశం. అమె ఏదీ దాచకుండా చెప్పడం పైగా ఆమెలో నిజాయితీ అన్నీ ఒక్కొటిగా నచ్చాయి.

"రజనీ! ఎంత పొరబాటు జరిగిపోను.

"ఆ కోపం తీరేనా..."

నువ్వు ఆ భూస్వామితో చెప్పిన మాటలువిని ఈ అర్ధరాత్రి నిన్ను సంపిపారేసి పారిపోవాలనుకున్నాను" అని కళ్లనీళ్లు తిప్పుకున్నాడు.

"అదేం మాట. ఈ సంపుకోవడాలు మనకొద్దు. సామాన్లు సర్దు. మూటలు సైకిలుకు సర్ది, ఈ అర్ధరాత్రే పట్నం పోదాం" అని భర్త కళ్లు తుడిచింది.

"చేతిలో చిల్లిగవ్వ లేకుండా వచ్చారు. ఒక పని చేయండి. మీ ఇద్దరూ చేరో బాటిల్ రక్తం అమ్మండి. పదిహేను వందలిప్పిస్తాను. దాంతో ఆ కోర్టు ముందు ఓ చిన్న టీకొట్టు పెట్టుకోండి" అని బతుకు దారి చూపాడు రజని చిన్నాన్న.

అందుకు వారిరువురూ సిద్ధపడ్డారు. వ్యాపారం ప్రారంభించారు. రెండేళ్లలో బాగా సంపాదించి, బతుకుబండిని సరైన దారిలో పెట్టుకోగలిగారు రజని, మల్లేశు.

ఒక రోజు...

పోలీసులు ఓ హంతకుడికి గొలుసులు వేసి కోర్టుకు తీసుకొచ్చారు. టీ కొట్టులోంచి రజని అతన్ని చూసింది. పెద్దగా అరిచింది.

"మావా... మన ఊరి చిన్నారావును పోలీసులు తీసుకొచ్చారు. ఏం చేసాడో ఏటో" అని గాబరా పడింది.

మల్లేశం ఆరా తీశాక తెలిసింది. తన భార్యను భూస్వామి భయపెట్టి లొంగదీసుకోవడం కళ్లారా చూసిన చిన్నారావు తట్టుకోలేని కోపంతో అతన్ని హత్యచేశాడు.

ఆ సాయంత్రం చిన్నారావును కోర్టు రిమాండుకు సబ్‌జైలు పంపింది.

పోలీసులు జీపెక్కిస్తుండగా "రేయ్ చిన్నా భయపడకు. నీకు బెయిల్ నేనిప్పిస్తాను. కోర్టులో నీ తరుపు వాదించడానికి లాయరును మాట్లాడతాను. అన్నీ నేను చూసుకుంటాను. నువ్వు చేసింది మంచి పనేరా" అని అరిచి చెప్పింది రజని తనకు ఒకనాడు జరిగిన అవమానం గుర్తొచ్చిన కోపంతో, కసితో.

మల్లేశుకూ గుర్తొచ్చింది ఆసామినీ, భార్యనూ చంపేద్దామనుకున్న ఆనాటి తన ఉద్రేకం. చిన్నారావు చేతిలో ఆ భూస్వామి చచ్చిపోయినా... రేపాడి కొడుకు అదే స్థానంలోకొస్తాడు కదా... అనిపించేసరికి... ఇట్టాకాదు.... ఇంకెలాగో జరిగితేనేగానీ ఇలాంటి దుర్మార్గాలు పోయే దారి దొరకదనుకున్నాడు రజని వైపు చూస్తూ...

జనం ఊపిరి తీసుకోనివ్వకుండా, ఇంకొకటి ఆలోచించకుండా మా సెన్సేషనల్ జర్నలిజం ఎడాపెడా వాయించి పారేస్తుంది. దాంతో జనం తమకు ఇదికావాలి అదికావాలి అనడక్కుండా ఈ కథనాలు చదివి వాటిగురించే ఊసులు చెప్పకునేటట్లు చేశామా లేదా? అందుకే సెన్సేషనలిజం మాకు సందడేసందడి...

పప్పెట్ ఇంటర్వ్యూ

శంకర్

సెన్సేషనలిజమ్ ఇదం జగత్

ఈ లోకాన మనల్ని మించిపోయిన సెన్సేషనలిజం, మసాలా జర్నలిజం వచ్చేశాయని భేతాళ్ అనగానే యధాప్రకారం విక్రమార్కుడి ముఖాన ప్రశ్నార్థకం కనబడింది. అది మరెన్ని ప్రశ్నలను పుట్టిస్తోందనేసి వెంటనే...రాజా ఇలా కాదుగానీ...నా వెంట రండి. 'ఎప్పటిదప్పుడే' పత్రికా సంపాదకుడూ, పబ్లిషరుడు, పేరుకి వంద షేర్ల మాటున హోల్‌మొత్తం ఓనరుడు అయిన సె.సె.జ.లో.గారిని... కంగారు పడకండి...సెసెజలోగారు అంటే 'సెన్స్‌లెస్ సెన్సేషనల్ జర్నలిజమ్ లోకనాథంగారు' అని అర్థం. అయన్ను ఇంటర్వ్యూ చేద్దాం రండి. అలా మీకు లైవ్ వేస్తేగానీ అర్థంకాదు నేటి లోకం పోకడ అన్నాడు భేతాళ్. నరే పదమన్నట్లు సిద్దమయ్యాడు విక్రమార్క్ క్వొశ్చన్‌మార్క్‌లా. ఇక ఆ ఇంటర్వ్యూ ఇలా సాగింది...

సెసెజ లోకనాథం : హలో నమస్తే కూర్చోండి. మా పత్రికలో ఏదన్నా ఎడ్వర్‌టైజ్‌మెంట్ ఇవ్వడానికొచ్చారా... మాది బిగ్గెస్ట్ నర్కులేషన్ ఉన్న పత్రికండీ...అందుకోనం అదరగొట్టే సెన్సేషనల్ న్యూస్‌స్టోరీలతో ఆంధ్రదేశాన్ని అదరగొట్టేస్తున్నాం. మా పత్రికను దాదాపు 10కోట్ల మంది ఆంధ్రులు చదువుతుంటే, అందులోకి తొంగిచూసే చదివే పాఠకులు మరో 20 కోట్లమంది ఉంటారు. మా టారీఫ్‌కూడా మీకు అనుకూలంగా ఉంటుంది. ఇప్పటికే మా ప్రభుత్వమిత్రుల, ప్రభుత్వేతర మిత్రుల యాడ్‌లు బాగా ఉన్నాయనుకోండి. మీతో బిజినెస్ బాగుంటే మీ యాడ్స్ క్కూడా చోటిస్తాం.

వి. మార్క్ : సార్ మేం అలాంటివాళ్లం కాదు సార్. మేం బివిటీవి ప్రతినిధులం. మిమ్మల్ని ఇంటర్వ్యూ చేసి మీ సె.సె.జర్నలిజం గురించి మా ఛానల్ ప్రేక్షకులకు జ్ఞానోదయం కలిగిద్దామనుకుంటున్నామండి...

లోకనాథం : (సరే...ఇదీ ఒకరకంగా తనకొక ఎడ్వర్‌టైజ్‌మెంట్‌గా పనికిరాకపోతుందాని ఒప్పుకుని) నరే త్వరగా అడగండి. క్లుప్తంగా...ఎఫెక్టివ్‌గా...సెన్సేషనల్ క్రియేట్ చేసేలా అడగండి.

బి తాళ్ : సార్ మా కెమేరాలో మీ విజువల్‌లో మీ తల చుట్టూ కొన్ని నక్షత్రాల భ్రమణం (గ్రాఫిక్ ఎఫెక్ట్ ఇస్తాం...మీకేం అభ్యంతరం లేదుకదా.

లోకనాథం : సెన్సేషన్‌ని క్రియేట్ చేసేది ఏదన్నా సరే నాకేమభ్యతరముండదు బ్రదర్... అలాగే కానీయ్. నెక్స్ట్ క్వశ్చన్.

వి మార్క్ : సార్ ప్రజలెదుర్కొంటున్న సమస్యలనుంచి బయటపడేందుకు అనేక ఉద్యమాలు చేపడుతున్నారు. విద్యార్థులు ఇంతటి సంక్షోభ పరిస్థితుల్లో కూడా లక్షల సంఖ్యలో రాజధాని నిండిపోయారు. అమెరికా ప్రభువుల ఏకఛత్రాధిపత్యాన్నెదురిస్తూ



అంతర్జాతీయంగా అనేక సంఘటనలు జరుగుతున్నాయి కదా...అలాంటివాటి గురించిన న్యూస్ ద్వారా ఎంత సెన్సేషన్ క్రియేట్ చేశారో చెబుతారా?

లోక్నాథం : భలేవాడివయ్యా బాబూ...మీరు మీ సత్తెకాలపు ఆలోచనల నుండి బయటపడినట్టు లేదు. వాటినీ ఏదో మూల రాస్తున్నాంలే గానీ... అయినా అలాంటివి రాస్తే మాకేంటి లాభం? ఇవ్వాళొక సంఘటన వేడివేడిగా రాసేయాలి...రేపింకొకటి వాడివాడిగా రాసేయాలి. దటీజ్ 'ఎప్పటిదప్పుడే' సెన్సేషనల్ జర్నలిజమ్.

వి మార్క్ : ఈ సెన్సేషన్‌లిజం ద్వారా మీ పత్రికారచన ఎలాంటి ప్రయోజనం సాధిస్తోంది సార్.

లోకనాథం : మా పత్రికేంటి, మా పత్రిక సృష్టించే సెన్సేషన్‌తో ప్రజలు ఎంతో థ్రిల్‌కి గురవ్వుతారు. అది వాళ్లు పొందే ప్రయోజనం. ఆ థ్రిల్‌లో ఉక్కిరిబిక్కిరయిపోయి సోయి తప్పి ఉంటే మా (అసలు) మిత్రులు కూడా ఎంతో లాభపడతారు.

వి మార్క్ : ప్రజల గురించి చెప్పినప్పుడు ప్రయోజనం అన్నారు. మీ మిత్రులు గురించి చెప్పినప్పుడు లాభం అంటున్నారు. ఈ తిరకాసుకి సెన్సేషనల్ సమాధానం ఇస్తారా?

లోకనాథం : మీ టీవీ కెమేరా స్విచ్చాఫ్, మీ నోట్‌బుక్ ఆఫ్ ది రికార్డ్స్ చేస్తే సెన్సేషనేంటి, సెన్సేషన్‌బాబు చెప్తాను.

బి తాళ్ : సరే అలాగేనండి. ఆఫ్ ది రికార్డ్స్...

లోకనాథం : చూడండి...ఆ మధ్యన అబుసలేం దొరికాడని, మోనికా ప్రణయ రహస్యాలనీ ఒకటే సెన్సేషన్ గుప్పించామా...ఆ తరువాత టెన్నిస్ సెన్సేషన్ సానియా పెళ్లికి ముందు శృంగారం గురించి అలా అంది ఇలా అంది అని దుమారం ప్రెజెంట్ చేశాం. ఆ వెంటనే మొద్దు సీను ఇలా పేలాడుట, అలా దొరికాడుట, అక్కడున్నాడంట, ఇక్కడ తిరిగాడట ఈ టకారాలతో రాంరాం చేశాం. లేటెస్ట్‌గా కృష్ణ వెంకటేశ్వరరావు గురించి ప్లాన్ చేస్తున్నాం. ఇలాంటివాటన్నింటినీ పతాక శీర్షికలు మీద శీర్షికలు, కథనాల మీద కథనాలు సీరియలైజ్ చేశాం. జనం ఊపిరి తీసుకోనివ్వకుండా, ఇంకొకటి ఆలోచించకుండా మా సెన్సేషనల్ జర్నలిజం ఎడాపెడా వాయించి పారేస్తుంది. దాంతో జనం తమకు ఇదికావాలి అదికావాలి అనడక్కుండా ఈ కథనాలు చదివి వాటిగురించే ఊసులు చెప్పుకునేటట్లు చేశామా లేదా? ఈ మధ్యలో అమెరికన్ పాలకులో, బ్రిటన్ పాలకులో పేద దేశాలపట్ల ఏమన్యాయాలు చేసేస్తున్నారో తెలుసుకుని, బెంగపడిపోకుండా చేసేశాం. వీటన్నింటికంటే ఇంకో ప్రయోజనముంది... ఇలాంటివాటినే పతాక శీర్షికలుగా పెట్టీపెట్టీ, వాటినే చదివీచదివీ అవే వార్తలుగా అలవాటు పడిపోయేలా చేస్తున్నాం. ఇది మా మిత్రులకెంత లాభమో చెప్పలేం. సెక్సు విషయాలు అనుకూలంగా రాసినా, వ్యతిరేకంగా రాసినా రమ్‌జుగా రాయడం మా వ్యాపార సెన్సేషనల్ హిట్. అవీ చదివీచదివీ వాటి ద్వారా జనంలోకెళ్లాల్సినవేవో, మాకు డబ్బులు కురిపించాల్సినవేవో మాకు తెలుసుకదా...అందుకే సెన్సేషనలిజం మాకు సందడేసందడి...అదన్నమాట మా సెన్సేషన్. ఇప్పటికీ సెన్సేషన్ చాలని నా అభిప్రాయం.

మనమూ - మన నమ్మకాలు

ఎన్ వెంకటేశ్వరరావు

శోధన తన పని పూర్తి చేసుకొని ఎప్పటిలాగే తలుపులు తీసుకొని లోపలికి చొరబడింది. సాధనా!.... ఎక్కడున్నావ్ అన్న పిలుపు చెవినబడడంతో, ఏదో ఆలోచనలో వున్న సాధన బెడ్‌రూమ్‌లో నుండి బయటకు వచ్చింది. ఎపుడూ చిరునవ్వుతో కనిపించే సాధన మొహంలో ఏదో విచారం చోటు చేసుకున్నట్లనిపించి...

"ఏంటి సాధనా వంట్లో ఏమైనా బాగాలేదా?" అని అడిగింది శోధన.

"ఆ... అదేం లేదు. శోధనా మీ వద్ద దాపరికమెందుకు? ఆత్మీయులతో ఏదైనా చెప్పుకుంటే



వాస్తులో వాస్తవమెంత...

సగం సమస్యలు తొలగుతాయంటారు. ఈ మధ్య మా బాబు హమేష్ పదవతరగతి పరీక్ష తప్పిన విషయం మీకు తెలిసిందే. వాడు రేయింబవళ్లు బాగా చదివాడు. అయినా ఫెయిల్ కావడమేంటో? అలాగే స్మృతి ఎంతో చురుకైన పిల్ల. ఇంటర్మీడియట్‌లో ర్యాంకు రాకపోయినా, డిస్టెంక్షన్ వస్తుందని అనుకున్నాం. ఫస్ట్ క్లాస్ కూడా రాకపోగా, అత్తెసరు మార్కులతో పాస్ కావడం మమ్మలందర్నీ కుంగదీసింది. దీనికితోడు మా వారు శ్రమేష్ నిత్యం ఎంతో కష్టపడి పనిచేస్తున్నప్పటికీ మా ఆర్థిక పరిస్థితులు ఒక ఒడ్డుకు చేరకపోవడం విడ్డూరంగా వుంది. మా పరిస్థితి గమనించిన దగ్గరి బంధువొకాయన మీ ఇల్లు 'వాస్తు సరిగ్గా లేదమ్మాయ్ అందుకే మీకీ సమస్యలు' వాస్తు తెలిసిన వాస్తేశ్వరరావును కలవండి మీ కష్టాలు ఇట్టే తొలగిపోతాయి అంది.

సాధన చెప్పిం దంతా శ్రద్ధగా విన్న శోధన ఒకింత ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తూ, "అదేమిటి సాధనా, ఇంటివాస్తుకు చదువురావటానికి ఏమిటీ బాదరాయణ సంబంధం. ఇంటి వాస్తు బాగుంటే పరీక్షల్లో పాస్ కావడం, ర్యాంకులు రావడం, ఆర్థిక సమస్యలు తీరడం లాంటివి నిజంగా జరిగితే, దేశంలో ఇన్ని విద్యాలయాలు, విశ్వవిద్యాలయాలు ఎందుకు? ఇంటివాస్తు బాగుంటే చేసుకుంటే సరి శ్రద్ధగా చదివితే పాస్ ఎందుకు కాలేదో విచారించాలి. చదివింది బాగా వంటబడితేనే అది జ్ఞాపకముంటుంది. బాగా జ్ఞప్తి వున్న వాళ్లే పరీక్షలు చక్కగా రాసి అనుకున్న ఫలితాలు సాధిస్తారు. అలాగే ర్యాంకులు లాంటివి ఎంత తెలివిగల విద్యార్థులైనప్పటికీ, పరీక్షరాసిన వాళ్ళందరికీ ర్యాంకులు రావుకదా! అవి కూడా తమకిష్టమైన చదువు మీదే ఏ విద్యార్థికైనా శ్రద్ధ వుంటుంది. అది గమనించకుండా అంచనాలకు మించి ఆశించి, ఏ ఇంజనీరో, డాక్టర్ కావాలని తల్లిదండ్రులు పిల్లలపై అధిక భారాన్ని వుంచితే మంచి ఫలితాలు ఎలా వస్తాయి? వారికిష్టమైన సబ్జెక్టుపై కాస్త శ్రద్ధ కల్గిస్తే అందులోనే వారు అపూర్వాన్ని పండిస్తారు. అలాగే ఎంత కష్టపడినప్పటికీ ఆర్థికంగా ఎదగలేకపోవడానికి కారణం తెలుసుకొని పనిచేస్తే సఫలీకృతం అవుతాం కానీ, వాస్తుని నమ్ముకొని ఇంటిని సరిచేస్తే ఫలితమేమీ రాకపోగా అనవసర ఖర్చులు వృథా శ్రమ మాత్రమే దక్కుతుంది" అంది.

శోధన మాట్లాడుతూ వుండగానే, శ్రమేష్ వాస్తేశ్వర్రావుని తీసుకొని తమ ఇంటిని చూపించసాగాడు. ఇంటి ఈశాన్యంలో కట్టడాలు దక్షిణ, పశ్చిమంలో బయలు స్థలంవల్లే మీరిన్ని సమస్యల్లో కూరుకున్నారు అని వాస్తు పండితుడు అన్నాడు. అది విన్న శోధన అయ్యా వాస్తేశ్వరరావుగారు, అలా పశ్చిమం దక్షిణం ఇలా ఉండటానికి, ప్రస్తుత సమస్యలకు కారణమేమిటి? అని ప్రశ్నించింది. అందుకు వాస్తేశ్వరరావు పశ్చిమదిశ యమస్థానం యముడు నివశించే చోటు, యముడంటే మృత్యువు. ఆ దిశ ఖాళీగా వుంటే మృత్యువును మన జాగాలో ఉంచుకున్నట్లే. అందుకే పశ్చిమ దక్షిణ దిశలు మూసివేయాలి. ఈశాన్యం ఈశ్వరుడు వశించే స్థలం. మన రక్షకుడు ఈశ్వరుడు. అందుకే ఆ స్థలంలో ఏ కట్టడాలు నిర్మించకూడదు. ఖాళీగా ఉంచాలి అనగానే సరే వాస్తేశ్వర్రావుగారు, మీరు చెప్పిన విధంగానే ఆలోచిద్దాం. యముడంటే మంచి, చెడులను విచారించి మంచికి శుభాన్ని, చెడుకు తగిన శిక్షను వేసి అమలు చేసేవారని కదా మీ పురాణాల ఘోష! ఇందుకు విరుద్ధంగా మీరు కష్టాలు కల్గించేవాడంటారేవిటి అని శోధన అనగానే వాస్తేశ్వరరావు కాస్త తగ్గాడు, అలాగే ఈశ్వరుడంటే జగద్రక్షకుడు, సర్వాంతర్యామి అని మీలాంటివారే చెబుతారు కదా! ఒక్క ఈశాన్యంలో ఏమిటి? అన్ని దిశలు తానై వుండాలికదా... అట్టి సర్వవ్యాపకుణ్ని ఒక్క ఈశాన్యంలో బంధించడం మీ వాస్తు శాస్త్రానికే తలవంపులు అనగానే ఖంగుతిన్న వాస్తేశ్వరరావు వడివడిగా అడుగులు వేసుకుంటూ వచ్చిన దారిన దయచేశాడు.

వాస్తు యొక్క వాస్తవం చెప్పి మా కళ్ళు తెరిపించావు. మమ్మల్ని ఒక పెద్ద ఖర్చు నుంచి తప్పించావు, కృతజ్ఞతలంటూ శ్రమేష్, సాధనలిద్దరూ నమస్కరించబోయారు.

అదేమిటి సాధనా మనం మనం ఆత్మీయులం. ఒకొరికొకరం అంటే...శ్రమేష్ శ్రమ, నీలోని సాధనలకు నా శోధన కలిస్తే ఇలాంటి సమస్యలు పరార్ అంటూ నవ్వులు కురిపించింది. ❑



పూర్వం ఇక్కడి వారు 'భూగిరి పల్లి' అని ఇక్కడి ప్రజలు పిలిచేవారట. భూ అనగా 'భూమి'అని, గిరి అనగా 'కొండ' అని పల్లి అనగా 'గ్రామం' అని అర్థాలున్నాయి. ఈ గ్రామంలో ప్రసిద్ధి చెందిన ప్రాంతాలేయో తెలుసుకోవాలనుందా...

ఓ ఊరి కథ

దండె నర్సయ్య

నేలకొండపల్లి



ఓ గ్రామం... ఓ పెద్ద కొండ పక్కపక్కనే ఉన్నాయనుకోండి. ఏది బాగా కనిపిస్తుంది అని అడిగితే మీ సమాధానం... కొండ అనే కదూ. ఈ గ్రామం ముందు కొండ చిన్నదవుతుంది. ఎందుకంటే... కొండ ఎంత పెద్దదైనా... ఎంత ఎత్తుగా ఉన్నా... లోయలో ఉంది మరి. ఈ గ్రామమేమో ఎత్తయిన ప్రదేశంలో ఉంది. అందుకే ఈ గ్రామాన్ని 'నేలకొండ పల్లి' అంటారు. పూర్వం ఇక్కడి వారు దీన్ని 'భూగిరి పల్లి' అని ప్రజలు పిలిచేవారట. భూ అనగా 'భూమి'అని, గిరి అనగా 'కొండ' అని పల్లి అనగా 'గ్రామం' అని అర్థాలున్నాయి. ఈ గ్రామంలో ప్రసిద్ధి చెందిన ప్రాంతాలేయో తెలుసుకోవాలనుందా...

పాండవులు వనవాసం చేస్తున్న సమయంలో... నకుల సహదేవులు గోవులను మేపేందుకు ఈ ప్రాంతానికొచ్చేవారు. పచ్చిక బయళ్లలో తమ గోవులు మేస్తుండగా... వారిరువురూ ఓ గద్దె పై కూర్చు నేవారు. దీన్నే 'విరాటరాజు గద్దె' అని ఇక్కడి వారు పిలుస్తారు. ఆ గోవులు తృప్తిగా గడ్డిమేసి... ఆ పక్కనే ఉన్న గుండంలో నీరు తాగేవనీ, దీన్నే 'కీచకుడి గుండం'అనీ ఇక్కడి వారు పిలుస్తారు. భీముడు, కీచకుడు తలపడగా ఈ గుండమేర్పడినట్లు ఇక్కడివారి అభిప్రాయం.

ఇంకొకటి ప్రపంచంలో అతి పెద్దదిగా చెప్పుకునే బౌద్ధస్తూపం. ఇది బౌద్ధుల కాలం నాటిదని ఇక్కడి వారు చెప్పుకుంటారు. దీని నిర్మాణానికి ఉపయోగించిన ఇటుకలు జానెడు వెడల్పు, మూరెడు పొడవు కలిగి ఉన్నాయి. ఈ ఆరామంలో శ్రీ గణేశుని, బుద్ధుని విగ్రహాలు లభించాయట. ఇవి మీరు చూడాలనుకుంటే సాలార్జంగ్ మ్యూజియంకెళ్లాల్సిందే మరి.

అంతేకాక ఈ గ్రామంలో అనేక దేవాలయాలుండడమొక విశేషంగా ఇక్కడి ప్రజలు చెప్పుకుంటారు. వీటిలో ఉత్తరేశ్వర స్వామి, వెంకటేశ్వర స్వామి ఆలయాలు ప్రక్క ప్రక్కనే ఉండి, వీటి మధ్య నీళ్లు ప్రవహిస్తూ ఉంటాయి. వీటి ప్రక్కనే ఆంజనేయస్వామి దేవాలయం, ఊరి మధ్యలో భీమేశ్వర స్వామి, గోపాలస్వామి ఆలయాలు ఒకే ఆవరణంలో ఉన్నాయి.

ఇంతకీ ఇన్ని విశేషాలను తనలో దాచుకున్న ఈ నేలకొండ పల్లి ఎక్కడుందా అని అనుకుంటున్నారు కదూ. ఇది ఖమ్మం నుండి కోదాడ (విజయవాడ) వెళ్లే దారిలో కచ్చితంగా చెప్పాలంటే ఖమ్మానికి 23 కి.మీ దూరంలో ఉంది. ❐





అవీ... ఇవీ

ఆపదమొక్కులు- అంతరంగం

మీరు ఎప్పుడైనా షాపింగ్‌కు మార్కెట్టుకు వెళ్లి ఉంటే సేల్స్‌మెన్ మీకు అనేక వస్తువులను చూపి వాటి గురించి ఎన్నో విషయాలు చెబుతాడు. అవన్నీ నిజమే అనుకుంటే తప్పులో కాలేసినట్లే. వాటి వెనుక అంతరంగం ఇలా కూడా ఉండొచ్చని మీరు ఊహించుకోవచ్చు.

సరికొత్తది: అంతకు ముందు వచ్చిన డిజైన్‌కు కొత్త రంగులు వేశారనుకోవాలి.

దీనికి సాటి లేదు: అంటే పోటీదారుల వస్తువుకు దగ్గరగా ఉండొచ్చు.

సింపుల్ డిజైన్: తయారీదారు ఖర్చులు బాగా తక్కువన్నమాట.

పని చేయటంలో తిరుగుండదు: అంటే సరిచేసుకొనేందుకు అవకాశ ముండదు జాగ్రత్త.

ఫీల్డ్ టెస్ట్‌లో పాస్: తయారీదారు దగ్గర పరీక్ష చేయలేదనుకోవాలి.

మా వస్తువు షాపుల్లో దొరకదు డైరెక్టు సేల్స్: అంటే డిస్ట్రిబ్యూటర్‌తో వివాదం తలెత్తి ఉండొచ్చు.

అనేక ఏండ్ల పరిశోధనా ఫలితం: చావు తప్పి కన్నులొట్టబోయినట్లుగా ఆ ఒక్కదాన్ని కనిపెట్టారన్నమాట.

ఎంతగానో అభివృద్ధి చేసింది: అంటే అంతకు ముందు తయారు చేసింది పని చేసి ఉండదు.

వినియోగదారుల కోరిక మేరకు రీడిజైన్ చేశాము: అంతకు ముందు చేసిన తప్పులను సరిచేసుకున్నారనుకోవాలి.

సామర్థ్యంలో నిరూపితమైంది: గ్యారంటీ పీరియడ్‌లో మాత్రమే పని చేయటం ఖాయం.

అన్ని ప్రమాణాలను పాటించాం: మీవి కాదు మావి మాత్రమే.

ఎలా ఉపయోగించినా పాడుకాదు: రవాణాలో గట్టిగా ఉంటుందను కోవాలి.

ఇది న్యూ జనరేషన్ ఉత్పత్తి: పాత డిజైన్ విఫలమైంది. ఇది పని చేయవచ్చు అను కుంటున్నారు.

ఎం.కెఆర్

కలల ఇంద్ర ధనస్సు

కను బొమ్మల నీడలలో,
కనురెప్పల విశ్రాంతి
ఆ రెప్పల ఒడిలో క్రీడిస్తున్న చిలిపి పాపాయిలు,
"సౌమ్యస్వప్నాలు
ఆ కలల కపోతాలు
నా నిదుర కొమ్మల మీద
వాలుతాయి
టపటప రెక్కలు,
విప్పార్చి,
రోదసిలోకి
ఎగిరిపోతుంటే
తొలి కిరణాలు,
ఇంద్రధనుస్సుల
పన్నీటి
పుప్పొడులను
నామీదకు, విదిలిస్తాయి.

పి. కుసుమ కుమారి

ఆకాశ మెత్తు భవనాలు
అందలమెక్కిన జీవితాలు
కాని అంతస్థుల మురుగు కాసారాలకు చోటేది
పేదల లోగిళ్లా ?!

విజ్ఞాన వీచిక

ఎస్. వెంకట్రావు

వాతావరణంతో చెలగాటమా?



ప్రకృతి వైపరీత్యాలు పెరుగుతున్నాయా? అని ప్రశ్న వేస్తే సమాధానం నేరుగా చెప్పడం కష్టం. ఎందుకంటే ఈ భూమ్మీద ఇప్పటివరకు సంభవించిన ప్రకృతి వైపరీత్యాలకు సంబంధించిన వివరాలు మన వద్ద లేవు. మానవుడు ఆవిర్భవించిన తరువాత సంభవించిన వైపరీత్యాల వివరాలు కూడా మన దగ్గర లేవు. కాని మానవేతిహాసాలన్నింటిలోనూ, ప్రాచీన ఈజిప్టు, సింధు నాగరికతల్లోనూ, చైనీస్ పురాణాల్లోనూ జల ప్రళయం గురించి ఉంది. ఈజిప్షియన్ పురాణాల్లోని జలప్రళయమే తరువాత బైబిల్‌లో కూడా చేరింది.

గత కొద్ది శతాబ్దాలుగా సంభవిస్తున్న ప్రకృతి వైపరీత్యాల రికార్డులు కొంతవరకు మనవద్ద ఉన్నాయి. ఉన్న సమాచారాన్ని బట్టిచూస్తే ప్రకృతి వైపరీత్యాల సంఖ్య, తీవ్రత రెండూ పెరుగుతున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కింది వివరాలు చూస్తే ఈ విషయం మనకే అర్థమైపోతుంది.

– 2005లో పెద్ద సునామీ సంభవించింది. పసిఫిక్ మహా సముద్రంలోనూ, హిమాలయాల్లోనూ పెద్ద పెద్ద భూకంపాలు సంభవించాయి. ఈ ఏడాది ఇప్పటివరకు అట్లాంటిక్ సముద్రంలో సుమారు 30 వరకు హరికేన్లు పుట్టాయి. వీటి తీవ్రత గతంలో కన్నా చాలా హెచ్చుగా ఉంది. భారత ఉపఖండాన్ని తుఫానులు కూడా ఎక్కువగా తాకాయి. ఈ తుపానుల సీజన్‌లో ఒకదాని తరువాత మరొకటిగా తుపానులు వస్తూనే ఉన్నాయి. ఈ ఏడాది వర్షపాతం ఎక్కువగా ఉంది. చలీ ఎక్కువే. ఎండలు కూడా సాధారణం కంటే అధికంగా ఉన్నాయి.

–2003 సంవత్సరంలో మొత్తం 337 ప్రకృతి వైపరీత్యాలు సంభవించాయి. 1990తో పోలిస్తే వీటి సంఖ్య 261 ఎక్కువ.

– 1970 వ దశకంలో సంభవించిన హరికేన్‌లలో 20 శాతం అతి తీవ్రమైనవి (4+5 తీవ్రత గలవి) ఉండగా 1990 దశకంలో వీటి శాతం 35కు పెరిగింది.

– ప్రకృతి వైపరీత్యాలకు గురైన వారు గతేడాది 25 కోట్లమంది, 1990తో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ.

– గడచిన 1000 ఏళ్ల చరిత్రను పరిశీలిస్తే ఉష్ణోగ్రతలు గత వందేళ్లలోనే అధికంగా ఉన్నాయి.

......పైన చెప్పిన వివరాలన్నీ తెలుపుతున్నదొకటే. మనం నివసిస్తున్న భూమి మీద వాతావరణంలో హెచ్చు తగ్గులు క్రమంగా పెరుగుతున్నాయి. ఈ మహా విశ్వంలో మనకు తెలిసినంతవరకు ఒక్క భూమిమీద మాత్రమే జీవులు నివసించడానికి అనువైన వాతావరణం ఉంది. ఇతర నక్షత్ర సమూహాల్లోని గ్రహాలపై నివాసయోగ్యమైన వాతావరణం ఉండబోదని కాదు. కాని మనిషి విజ్ఞానం ఇంకా వాటిని ప్రత్యక్షంగా తెలుసుకోవలసి ఉంది. కాని ఇప్పటికి మనకు తెలిసి నివాసయోగ్యమైన వాతావరణం ఉన్నది భూమి మీద మాత్రమే.

అయితే భూమి మీద వాతావరణం చాలా సున్నితమైనది. ఇది సూర్యరశ్మి చేత నిత్యం ప్రభావితమవుతుంది. పగలు-రాత్రులనుబట్టి, రుతువులను బట్టి ఉష్ణోగ్రతల్లో మార్పులొస్తాయి. కాని సగటు ఉష్ణోగ్రత మాత్రం స్థిరంగా ఉంటుంది. అలా లేకుంటే భూమి మీద జీవులు నివసించడం అసాధ్యం. ఉదాహరణకు సూర్యగోళం మధ్యలో ధర్మోన్యూక్లియార్ చర్యలు జరుగుతున్న చోట 2.7 కోట్ల డిగ్రీల వేడి ఉంటుంది. దాని వెలుపలి భాగంలో కొరోనా అనే చోట 10 లక్షల నుండి 30 లక్షల డిగ్రీల వేడి ఉంటుంది. అలాగే మన భూమి కేంద్రంలో 7000 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుంది. కాని మన భూమిమీద పగలు ఉష్ణోగ్రత అత్యధికంగా 50 డిగ్రీల సెంటీగ్రేడ్ దాటితే మనం వేడికి తట్టుకోలేం. పది డిగ్రీలకన్నా తగ్గిపోతే చలికి తట్టుకోలేం. సైబీరియాలాంటి ప్రదేశాల్లో ఉష్ణోగ్రతలు మైనస్ 50 డిగ్రీలకు చేరుకుంటే జీవితం నరకప్రాయం అవుతుంది. కాని మన భూమికి అతి దూరంగా ఉన్న ప్లూటో గ్రహం మీద ఉష్ణోగ్రత ఎంతో తెలుసా మైనస్ 230 డిగ్రీలు.

భూమిమీద వంద డిగ్రీల ఉష్ణోగ్రత తేడా (50 నుండి -50 డిగ్రీలు) మనకు చాలా పెద్ద మార్పుగా కనిపిస్తోంది. కాని విశ్వంలో ఉండే ఉష్ణోగ్రతా తేడాలతో పోల్చినప్పుడు ఇది చాలా తక్కువ. భూమ్మీద ప్రస్తుత సగటు ఉష్ణోగ్రత 15 డిగ్రీల సెల్షియస్(61 డిగ్రీల ఫారెన్‌హీట్). భూమి వాతావరణం యొక్క ఉష్ణోగ్రతల మీద ఆధారపడి వర్షాలు, తుఫానులు, హరికేన్లు, వేడి గాలులు, చలిగాలులు, ఇసుకతుఫానులు వగైరా వగైరా సంభవిస్తుంటాయి. ఉష్ణోగ్రతలు స్థిరంగా ఉంటే ఈ వాతావరణక్రమం సక్రమంగా ఉంటుంది. ఉష్ణోగ్రతలు స్థిరంగా లేకుంటే వాతావరణం కూడా అక్రమంగా వ్యవహరిస్తుంది. వాతావరణం క్రమం తప్పితే దానిపై ఆధారపడిన మనిషి జీవనం కూడా క్రమం తప్పుతుంది. వాతావరణ సమతుల్యత నాశనమైతే మానవ జాతే నాశనమవుతుంది.

కాని శాస్త్రవేత్తలు చెబుతున్నదేమంటే, భూమి మీద సగటు ఉష్ణోగ్రత క్రమంగా పెరుగుతున్నది. 1950వ సంవత్సరంలో 13.0 డిగ్రీల సెల్షియస్ ఉండగా 2000 సంవత్సరానికి అది 14.6 డిగ్రీలకు పెరిగింది. దీన్నే 'గ్లోబల్ వార్మింగ్' అంటున్నారు. ఉష్ణోగ్రత ఎందుకిలా పెరుగుతోంది? సూర్యుని నుండి వచ్చే కిరణాలు భూమిమీద పడి తిరిగి అంతరిక్షంలోకి పూర్తిగా వెళ్లిపోకుండా భూమి వాతావరణం మీది కొన్ని వాయువులు అడ్డుకుంటాయి. అందుకనే మనకు రాత్రి పూట కూడా కొంత ఉష్ణోగ్రత ఉంటోంది. ఈ వాయువులే అడ్డు లేకుంటే పగలు ఉష్ణానికి బతకలేం, రాత్రిళ్లు చలికి బతకలేం. ఈ రకంగా సూర్యరశ్మిని అడ్డుకుని నిలిపిఉంచే ప్రక్రియను 'గ్రీన్ హౌస్ ఎఫెక్ట్' అంటారు. అలా అడ్డుకునే వాయువులను 'గ్రీన్‌హౌస్ వాయువులు' అంటారు. నీటి ఆవిరి, కార్బన్ డై-ఆక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్‌లు 'గ్రీన్‌హౌస్ వాయువులు'. భూమి మీద ఈ వాయువులు పెరిగితే సగటు ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. ఇవి పెరగడానికి రెండు కారణాలున్నాయి. మొదటివి, అగ్నిపర్వతాలు బద్దలు కావడం వంటివి సహజసిద్ధమైన కారణాలు. 'గ్లోబల్ వార్మింగ్' మీద వీటి ప్రభావం తక్కువ. రెండవది, భూమి ఉష్ణోగ్రతలు పెరగడానికి ప్రధాన కారణం మానవుని కార్యకలాపాలు. పరిశ్రమలనుండి వచ్చే వాయువులు, కార్లు, ఇతర మోటారు వాహనాలనుండి వచ్చే వాయువులు ప్రధానంగా భూమి వేడెక్కడానికి కారణమవుతున్నాయి. ముఖ్యంగా పెట్రోలియం, బొగ్గు వంటి శిలాజ ఇంధనాలు వినియోగిస్తే కార్బన్ డై-ఆక్సైడ్ ఇతర 'గ్రీన్‌హౌస్ వాయువులు' వెలువడుతాయి. గత 200 సంవత్సరాల కాలంలో వాతావరణంలోకి కార్బన్ డై-ఆక్సైడ్ విడుదల 30 శాతం పెరిగిందని అంచనా వేశారు. మరోవైపు అడవులు నరకడం, పచ్చని పొలాలను నివాస, పారిశ్రామిక ప్రాంతాలుగా మార్చడం వల్ల గాలిలోని కార్బన్ డై-ఆక్సైడ్‌ను పీల్చుకునే మొక్కలు తరిగిపోతున్నాయి. దీని వల్ల 'గ్రీన్‌హౌస్ ప్రభావం' పెరిగి పెద్దదై ప్రకృతి విలయాలు సృష్టించే స్థితికి చేరుకుంది. ప్రస్తుతం ప్రపంచంలో గ్రీన్ హౌస్ వాయువులు విడుదల చేసే దేశాల్లో అమెరికా అగ్రస్థానంలో ఉంది. ప్రపంచ జనాభాలో 5 శాతం ఉన్న అమెరికన్లు 25 శాతం ఇంధనం వాడుతున్నారు. మిగిలిన ఇంధనాన్ని యూరప్, ఇతర అభివృద్ధి చెందిన దేశాలు వినియోగిస్తున్నాయి. ఇందులో వర్ధమాన దేశాల వాటా చాలా తక్కువ.

గ్రీన్ హౌస్ వాయువుల విడుదలను పెంచుకుంటూ పోతే భూమి ధృవాల వద్దనున్న మంచుకరిగి సముద్రమట్టం పెరుగుతుంది. కోస్తాప్రాంతాలు సముద్రంలో కలుస్తాయి. దుర్భిక్షాలు, అధికవరదలు, తుఫానులు, హరికేన్ల వంటి ప్రకృతి విలయాలు అధికమవుతాయి. మానవుల ఆరోగ్యంలో పెద్ద మార్పులొస్తాయి. జీవజాతులు నాశనమవుతాయి. అందువల్ల 2050 నాటికి శిలాజ ఇంధన వినియోగం 60 శాతం తగ్గించుకోవాలని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. లేకుంటే ప్రళయాలు తప్పవు. ఈ పని ముందుగా అమెరికా, యూరప్, జపాన్ తదితర దేశాలు చేయాలి. దీనికోసమే 1997లో జపాన్‌లోని క్యోటో నగరంలో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఒక ఒప్పందం (క్యోటో ఒప్పందం) కుదిరింది. దీనికి అన్ని దేశాలూ అంగీకరించాయి కాని అమెరికా మాత్రం అంగీకరించలేదు. అందుకే ఆ దేశం కత్రినా వంటి ప్రకృతి విలయాలకు కేంద్రమైంది, ప్రపంచానికి కూడా ప్రమాదంగా మారింది. ❑

కొత్త పుస్తకాలు

పిల్లల సంరక్షకుల పాలిట గైడ్

పిల్లలు తల్లిదండ్రుల నుంచి, కుటుంబం నుంచి ఎదుర్కొనే కష్టాలూ, బాధలూ, దు:ఖాలూ అన్నీ ఇన్నీ కావు. తల్లిదండ్రులు తమ అజ్ఞానం చేత, తమ కున్న బలహీనతల చేత పిల్లలను రాత్రింబగళ్లు వేధిస్తుంటారు. బాధపెడుతూ ఉంటారు. ఎప్పుడూ వారిని తిరస్కారభావంతో చూస్తుంటారు. అవమానిస్తూ ఉంటారు. పుట్టినప్పటి నుంచి కొడుతూ, తిడుతూ వారి జీవితాన్ని నరకప్రాయం చేస్తుంటారు. వీటన్నింటి గురించి చెబుతూ, ఈ ప్రవర్తనెలా సరి చేసుకోవాలో సూచిస్తూ రాసిన గ్రంథాలే "తల్లి దండ్రులవ్వడం కష్టం", "తల్లిదండ్రుల తలనొప్పి".

బాలల మనోవిజ్ఞాన రంగంలో అనేకమంది విస్తృతంగా పరిశోధనలు చేశారు. బాలల వికాసానికి సంబంధించి ఉపాధ్యాయులపై తల్లిదండ్రుల పాత్ర విషయంపై ప్రత్యేక పరిశోధనలు చేశారు. అనేక సూత్రాలను ప్రతిపాదించారు. పిల్లల వ్యక్తిత్వాన్ని గౌరవిస్తూ వారి పట్ల ప్రేమాభిమానాలు చూపించినప్పుడే వారి సముచిత వికాసం సాధ్యమౌతుంది. గిజుభాయి బాలల మనోవిజ్ఞానరంగంలో ఎనలేని కృషి చేశారు. పిల్లల పట్ల తల్లిదండ్రుల బాధ్యత గురించి, నిత్య జీవితంలో ముడిపడివున్న కథల రూపంలో ఆయన కొన్ని సిద్ధాంతాలను ఈ పుస్తకంలో ప్రతిపాదించారు. గిజుభాయి పద్ధతి ఉపదేశాత్మకంగా ఉండదు. తల్లిదండ్రులిలా చేయాలి, ఇలా చేయకూడదు అనే పద్ధతిలో ఆయన ఉపదేశాలివ్వలేదు. తను స్వయంగా చూసిన వాటిని, తన అనుభవాలను, జరిగిన సంఘటనలను వర్ణించడం, విశ్లేషించడం ఆయన ప్రత్యేకత. ఆ విశ్లేషణ ఆధారంగా ఇలా జరగడం మంచిది కాదు, అలా జరిగితే బాగుండేది అనే పరిణామాన్నే ఆయన సూచిస్తారు. ఇది పిల్లల సంరక్షణకు కరదీపికలా ఉపయోగపడుతుంది. ఇది తల్లిదండ్రుల ప్రవర్తనలో, ఉపాధ్యాయుల ప్రవర్తనలో, దృక్పథంలో తప్పకుండా మార్పులు తీసుకురాగలుగుతుంది.

-కె.పి అశోక్ కుమార్

గిజుభాయి సమగ్ర సాహిత్యం-2
తల్లిదండ్రులవడం కష్టం"
తల్లి దండ్రుల తలనొప్పి")
వెల 80/- పేజీ 224
ప్రతులకు : ప్రజాశక్తి బుక్‌హౌస్



లక్ష్యాలపై మనసు నిలిపితే ?
ప్రథమ ముద్రణ 2006
వెల : 15/-
పేజీలు : 47
ప్రతులకు : విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్

స్వీకారం

అమ్మతనపు కమ్మదనం
రచన గంధం నరసయ్య
వెల 15/-,
పేజీలు : 38
ప్రతులకు :
రచయిత : గంధం నరసయ్య
మునగాల గ్రామం, నల్గొండజిల్లా.

డాక్టర్ చెప్పిన విధులు

ఒక పసిబిడ్డ జననం ఇంటిల్లిపాదినీ సంతోష సాగరంలో ముంచేస్తుంది. ఆ పాపాయి స్వల్ప అనారోగ్యానికి గురైతే... తల్లిదండ్రులతో పాటు ఆ ఇంట్లోని వారంతా పడే ఆదుర్దా అంతా ఇంతా కాదు. అదే కాస్త పెద్ద జబ్బయితే (ఉదాహరణకు క్షయ, తట్టు, కోరింత దగ్గు, కామెర్లు, టైఫాయిడ్ మొదలగునవి) ఆ తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతం. తల్లిదండ్రులు తమ నిర్లక్ష్యం, అజ్ఞానం, అమాయకత్వాలకు ఒక్కోసారి బిడ్డ ప్రాణాలనే మూల్యంగా చెల్లించక తప్పదు. ఈ అపాయం నుండి బిడ్డను రక్షించుకునే తెలివైన ఏకైక మార్గం... బిడ్డలకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించమేనంటారు పిల్లలు వైద్య నిపుణులు డా॥ కర్రా రమేష్ రెడ్డి.

ఆరోగ్యమే మహాభాగ్యం. చికిత్స కంటే నివారణే ఉత్తమం. వ్యాధి నిరోధక టీకాల ద్వారా ఎన్నో ప్రాణాంతకమైన వ్యాధుల నుండి పసిబిడ్డలను మనం కాపాడుకోవచ్చు. ఇది మనలో చాలా మందికి తెలుసు. అయితే ఈ టీకాలనెప్పుడు ? ఎక్కడ ? ఎలా ? అసలెందుకు వేయించాలి అనే సందేహాలకు రమేష్ రెడ్డి రాసిన 'ఏ పేరెంట్స్ మాన్యువల్ ఆఫ్ ఇమ్యునైజేషన్' అనే ఈ పుస్తకమే సమాధానం. ఈ ఆంగ్ల పుస్తకం ఇమ్యునైజేషన్ పట్ల పరిపూర్ణ అవగాహనను కలిగిస్తుంది.

రచయిత ఈ పుస్తకాన్ని రెండు భాగాలుగా విభజించారు. మొదటి భాగంలో ముందు మాట సహా అసలు టీకాలెందుకు వేయించుకోవాలి? అనే అంశంతో మొదలు పెట్టి, అవి ఏ విధంగా పని చేస్తాయి?, అసలు టీకాలంటే ఏమిటి?, వాటి విభజన, ఏ టీకాలు ఏ సమయంలో తీసుకోవాలి?, అవెంత వరకు సురక్షితమైనవి?, వాటి వలన కలిగే ఇతర ఇబ్బందులు, టీకాలు వేయకూడని సందర్భాలు, టీకాల కలయిక, కౌమారదశలో అవసరమయ్యే టీకాలు మొదలైన అంశాలను చర్చించాలి.

ఇక రెండవ విభాగంలో వివిధ టీకాలకు సంబంధించిన పూర్తి సమాచారం మన ముందుంటుంది.

టీకాల పట్ల ప్రజల్లో కొన్ని అపోహలున్నాయనీ, మీడియా, ఇంటర్నెట్ ప్రజలను తప్పు దారి పట్టిస్తోందనీ, సైన్సును సరిగ్గా అర్థం చేసుకోకుండా కొందరు ఇమ్యూనైజేషన్‌ను విమర్శిస్తున్నరనీ రచయిత అభిప్రాయం.

టీకాలపై ప్రజలకు గల అనేక అనుమానాలను, అపోహలను తొలగించి, మలేరియా, లెప్రసీ, హెచ్.ఐ.వి. వంటి వ్యాధులకూ భవిష్యత్తులో టీకాలొస్తాయనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తుందీ పుస్తకం. దీన్ని ప్రతి తల్లిదండ్రులూ తప్పనిసరిగా చదవాలి. ఇది వారి పిల్లల భవిష్యత్తుకెంతో ఉపయోగకరం. ఈ పుస్తకంలోని భాష సరళంగానూ, అందరికీ అర్థమయ్యే విధంగానూ ఉంది. ఇమ్యూనైజేషన్ పట్ల ప్రజల్లో అవగాహన కలిగించాలనే రచయిత ఆలోచన అభినందనీయం.

- సి. వనజ



గణిత విజ్ఞాన సర్వస్వం
(ప్రాథమిక విషయాలు, నిర్వచనాలు, సూత్రాలు-పటాలతో వివరణ) ఎం.డి. మంజూర్ అలి, ముద్రణ మరియు ప్రతులకు విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్ వెల 100/- పేజీలు 270.

అరటిపండ్ల స్వీట్

కావలసిన వస్తువులు

అరటిపండ్లు బాగా పండినవి	:	నాలుగు
పచ్చి కొబ్బరి తురుము	:	ఒక కప్పు
పంచదార పొడి	:	ఒక కప్పు
బొంబాయి రవ్వ	:	రెండు కప్పులు
పాలు	:	ఒక కప్పు
జీడిపప్పు	:	50 గ్రాములు
బాదం పప్పు	:	50 గ్రాములు

తయారుచేసే విధానం

అరటి పండ్లను చిదిమి బాండీలో వేయాలి. అందులో పంచదార పోసి కలపాలి. పంచదార కరిగిన తరువాత కొబ్బరి తురుము పోయాలి. అన్నీ బాగా కలిసి పల్చగా అవుతుంది. ఇప్పుడు రవ్వ పోస్తూ కలపాలి. రవ్వ ఉడుకుతూ చిక్కగా అవుతుంది. పాలు కావాలంటే పోయాలి. మిశ్రమం గరిటె జారుడుగా ఉండాలి. కొంత సేపు ఉడికాక మిశ్రమం బాండీని వదిలేస్తుంది. అప్పుడు నెయ్యి రాసిన పాత్రలోకి ఈ మిశ్రమాన్ని పోసి కుక్కర్‌లో పెట్టి ఇడ్లీలాగా ఉడికించి తీయాలి. వీటిని ముక్కలుగా కోసుకొని వాటిపై జీడిపప్పు, బాదం పలుకులు అలంకరించి సర్వ్ చేయాలి. అరటి పండ్లు త్వరగా పండి పోతుంటాయి. అన్ని పదార్థాలూ అందుబాటులో ఉంటాయి కదా. మీరూ ఈ కొత్త వెరైటీ స్వీట్‌ను తయారు చేయండి.

మసాలా పకోడీలు

కావలసిన వస్తువులు

పచ్చి శనగపప్పు	:	పావు కిలో
ఉల్లిపాయలు	:	పెద్దవి రెండు
పుదీనా	:	కొంచెం
కరివేపాకు	:	రెండు రెబ్బలు
కొత్తిమీర	:	ఒక కట్ట
అల్లం	:	చిన్న ముక్క
పచ్చిమిర్చి	:	ఐదు
ఉప్పు	:	తగినంత
పసుపు	:	చిటికెడు
జీలకర్ర	:	ఒక టేబుల్ స్పూన్
వెల్లుల్లి	:	పది రెబ్బలు

తయారుచేసే విధానం

ముందుగా శనగపప్పును శుభ్రం చేసి నీటిలో నాలుగు గంటలు నానబెట్టుకోవాలి. తరువాత నీరు తీసేసి మెత్తగా రుబ్బుకోవాలి. ఉల్లిపాయ, పచ్చి మిర్చి సన్నగా తరిగి పిండిలో కలపాలి. కరివేపాకు, కొత్తిమీర సన్నగా కోసి కలపాలి. అల్లం, వెల్లుల్లి మెత్తగా పేస్టు చేసి దానిని కూడా పిండిలో కలపాలి. పొయ్యి మీద బాండీ పెట్టి నూనె కాగిన తరువాత ఈ మిశ్రమాన్ని పకోడీల్లా వేసుకొని ఎర్రగా కాలిన తరువాత తీయాలి.

- పి. జ్యోతి

కలం స్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీక్కూడా వీళ్లలాగా కలం స్నేహం చెయ్యాలని వుందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్ట్‌కార్డు తీసుకుని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్ ఫొటోను అతికించి పోస్టు చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలూ చెప్పండి. వాళ్లకు కూడా కలం స్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే. మరి మా అడ్రస్: కలం స్నేహం, **బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాదు.**

పేరు : శ్రీతజ.డి
వయసు : 7 సం॥
చదువు : 2వ తరగతి
స్కూలు : విద్యామందిర్ హైస్కూల్
లక్ష్యం: టీచర్ కావడం
హాబీలు: మారాం చేయడం, టీవీ చూడడం, చదువుకోవడం.
చిరునామా: శ్రీతజ.డి, డాటరాఫ్ డి. చంద్ర ఓబుల్ రెడ్డి, అప్సర సర్కిల్, కడప.

పేరు : పి.శివకుమార్
వయసు : 15 సం॥
చదువు : 8 తరగతి
లక్ష్యం: లాయర్ కావడం
హాబీలు: చదవడం, రాయడం, క్రికెట్, కోకో ఆడడం, ప్రజాశక్తి చదవడం
చిరునామా : పి.శివకుమార్, సన్నాఫ్ రాములు, గంట్రావుపల్లి, పెద్దకొత్తపల్లి, కొల్లాపూర్, మహబూబ్‌నగర్.

పేరు : కడారి కిషోర్ కుమార్
వయసు : 12 సం॥
చదువు : 7వ తరగతి
స్కూల్: వైష్ణవి పబ్లిక్ స్కూల్
హాబీలు: టీవీ చూడడం, చదువుకోవడం
చిరునామా : కడారి కిషోర్ కుమార్, సన్నాఫ్ కె.బలరాం, ప్లాట్‌నెం.113, సూర్యవంశీ కాలనీ, దేవరకొండ రోడ్, నల్లగొండ-508001.

పేరు : దారావత్ రవి
వయసు : 15 సం॥
చదువు : 9వ తరగతి
స్కూలు: ప్రభుత్వ ఉన్నత పాఠశాల
హాబీలు: డ్రాయింగ్ వేయడం, కవితలు రాయడం, ప్రజాశక్తి, దీపిక చదవడం, నేస్తాలతో కబుర్లు చెప్పడం
చిరునామా : దారావత్ రవి, సన్నాఫ్ సైదా, హుజూర్‌నగర్, నల్గొండ.

పేరు : కొడాలి దీపిక
వయసు : 12 సం॥
చదువు : 7వ తరగతి
స్కూలు : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
హాబీలు: టీవీ చూడడం, అప్పుడప్పుడు బొమ్మలేయడం
లక్ష్యం: డాక్టరు కావడం
చిరునామా: కొడాలి దీపిక, డాటరాఫ్ దయాకర్, భట్ల పెనుమర్రు, మొవ్వ మండలం, కృష్ణా.

పేరు : బత్తిని కిరణ్‌గౌడ్
వయసు : 10 సం॥
చదువు : 5వ తరగతి
హాబీలు: లేవగానే ప్రజాశక్తి పేపరు చదవడం, పంచడం, క్రికెట్ ఆడడం, ఇంగ్లీషు పుస్తకాలు చదవడం
చిరునామా : బత్తిని కిరణ్‌గౌడ్, సన్నాఫ్ బి.వెంకటేశం, మోతె మండలం, నల్గొండ.

పేరు : నేరటి మౌనిక
వయసు : 12 సం॥
చదువు : 8వ తరగతి
స్కూలు : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
హాబీలు: ఆటలు ఆడడం, టీవీ చూడడం, పేపరు చదవడం
లక్ష్యం: టీచర్ కావడం
చిరునామా : నేరటి మౌనిక, డాటరాఫ్ ఎన్. కృష్ణ, నర్కుడ, శంషాబాద్.